జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 7 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణం

- సీఎం చంద్రబాబు ఆదేశం
- ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశాలు
- 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు
- మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం



**అమరావతి:** విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదేవిధంగా దేశంలో ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింపజేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో - మిగతా 3లో



## నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు

- రెండు విడతల్లో పోలింగ్
- బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలు
- ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది.
- నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్
- నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం

- సాగర జలాల్లోకి యుద్ధ నౌక 'ఆంద్రోత్'
- 'యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంద్రోత్' జలప్రవేశం
- భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది



## ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా బాబూ?

- "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి?
- ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?
- ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?"
- న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు
- ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు
- ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు
- ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



## కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు

- తండ్రినని చెప్పుకున్న వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- కర్ణాటక గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ
- నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'



తొలి జాబితా ప్రకటించిన కేజ్రీవాల్

11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల

## 2019లో తెదేపా గెలిచి ఉంటే.. 2022 నాటికే పోలవరం పూర్తయ్యేది



- "2014-19 మధ్య పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి.
- వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగింది
- ప్రాజెక్టు భవితవ్యాన్ని గత సీఎం ప్రశ్నార్థకంగా మార్చారు
- పడకేసిన పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది.



## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం

- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని
- డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేం
- అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.




క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి

అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.

అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది

भारतीय रिज़र्व बैंक

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

# ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా బాబూ?

**తాడేపల్లి:** ఉద్యోగులను చంద్రబాబు మోసం చేయటంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో అమలు చేసిన కార్యక్రమాలు, చంద్రబాబు మేనిఫెస్టోని చూపుతూ ట్వీట్ చేశారు. "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?.. ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వాళ్లు ఆశగా ఎదురుచూడడం, చివరకు ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజలమీద, ఉద్యోగస్తుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. మీరుపెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డుమీదకు వస్తున్నారు. చంద్రబాబూ.. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

..అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పిఆర్‌సీ అంటూ ఊదరగొట్టారు. మరి పిఆర్సీ సంగతి ఏమైంది?. మేం అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లోనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాం. అంతేకాకుండా మా హయాంలోనే మేం పిఆర్సీ వేసి, దానికి ఛైర్మన్‌నుకూడా నియమిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశ పూర్వకంగా పిఆర్సీ ఛైర్మన్‌ని వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు. ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు. ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్. దసరా పండుగకు డీఏలు క్లియర్ అవుతాయని ఉద్యోగస్తులందరూ ఎంతో ఎదురు చూశారు. ఇప్పుడు దీపావళి పండుగ కూడా వస్తోంది. కాని, ఇచ్చే ఆలోచన మీకున్నట్టు అనిపించడం లేదు. %జూూ/ఈూ%లను పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పారు. కాని, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా దీనిమీద రివ్యూచేశారా? ..మా ప్రభుత్వ హయాంలో %జూూ%కు గొప్ప ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకోసం %ఈూ% తీసుకు వచ్చాం. ఇప్పుడు అదే విధానంలోకి కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు వెళు‌_న్నాయి. మీరు.. %ూూూ%ను తీసుకువస్తామన్నారు. మాకంటే గొప్పగా చేస్తామన్నారు. కాని ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి వారు తీవ్రంగా నష్టపోతున్నా, మీలో ఏ మాత్రం చలనం లేదు.

..ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన %ూ=జ% బకాయిలు, పెండింగ్ డీఏలు, %ఈూఖీ, ూూ+ూ×%, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ లేదా ఎన్‌క్యాష్ మెంట్ లీవులు%ొ% వీటి కింద దాదాపు రూ.31వేల కోట్ల బకాయిలు పెట్టారు. తమకు రావాల్సినవాటికోసం ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్నా ఒక్కపైసా కూడా ఇవ్వకపోవడంతో, వారంతా నరకయాతన అనుభవిస్తున్నారు.

**చంద్రబాబు మోసాలపై వైఎస్ జగన్ ఫైర్**

..ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తారో తెలియడం లేదు. ప్రతినెలా జీతాలకోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కరోనా వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాల సమయంలోనూ మేం ఉద్యోగులకు జీతాలు సకాలంలోనే ఇవ్వగలిగాం. ఆరోజు మాపై మీరు తప్పుడు ప్రచారాలు చేశారు. ఇవాళ అలాంటి దారుణమైన పరిస్థితులు లేకపోయినా జీతాలు ఇవ్వలేకపోతున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీదాన్ని అమలు చేయడంలేదు.

..మీరు అధికారంలోకి రాగానే వాలంటీర్లకు ఇచ్చే జీతాలు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామంటూ హామీ ఇచ్చి, కుట్రపన్ని, వారి పొట్టకొట్టి, ఇప్పుడు రోడ్డుమీద పడేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకూ మేలు చేస్తాం అని, వారినీ ఇప్పుడు రోడ్డు ఎక్కేలా చేశారు. విలేజ్ క్లినిక్కులూ, పీహెచ్‌సీలు మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రులన్నింటినీ నిర్వీర్యం చేశారు. జీరో వేకెన్సీతో ప్రజలకు తోడుగా ఉండే వైద్య శాఖను రోడ్డున పడేశారు.

.మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీలో పనిచేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేశాం. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను కూడా మొదలుపెట్టాం. అర్హులైన 10,117 మందిని గుర్తించాం. వీరిలో 3,400 మందికి అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా మా హయాంలోనే ఇచ్చాం. మిగిలిన వారికి అన్ని ప్రక్రియలు ముగిసినా కూడా ఇప్పటి వరకు అపాయింట్ మెంట్లు ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

..అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తిపలుకుతూ, వారికోసం ఆప్కాస్‌ను తీసుకు వచ్చి దళారీ వ్యవస్థను అంతం చేశాం. దాదాపు లక్ష మందికి సకాలానికే ఎలాంటి కత్తిరింపులు లేకుండా వారి జీతాలను, క్రమం తప్పకుండా ప్రతినెలా ఒకటోతారీఖునే ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఆప్కాస్‌ను రద్దుచేసి మళ్లీ దళారీ వ్యవస్థను తీసుకువస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరికీ జీతాలు పెంచాం. మేం రాకమునుపు వరకూ, వీరి జీతాల చెల్లింపుల బిల్లు నెలకు రూ.1,100 కోట్లు అయితే, మేం వచ్చిన తర్వాత దాన్ని రూ.3వేల కోట్లకు పెంచాం.

..ఉద్యోగులకు %జుూ% కింద ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులన్నీ వైద్యాన్ని నిరాకరిస్తున్నాయి. పేరుకు హెల్త్ కార్డులున్నా దానివల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. %జుూ% కోసం ప్రభుత్వం తనవాటాగా ఇవ్వాల్సిన దాన్ని ఇవ్వకపోవడమే కాదు, తమ వాటాగా ఉద్యోగులు చెల్లించిన దాన్నికూడా విడుదలచేయడం లేదు. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా?. చంద్రబాబుగారూ.. దాదాపు రెండేళ్ల కాలంలో ఉద్యోగులకైనా, ప్రజలకైనా మీరు వెన్నుపోటే పొడిచారు. వారికిచ్చిన హామీలన్నీ మోసాలుగా మారిపోయాయి. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డెక్కుతూ మిమ్మల్ని ఎండగడుతున్నారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

# వైసీపీ సరెండర్ పాలిటిక్స్

**విజయవాడ :** ప్రతిపక్షంగా వైసీపీ పూర్తిగా విఫలమయింది. అసలు ప్రభుత్వంపై పోరాటం అనే మాటను మర్చిపోయింది. ఇంట్లో ఖాళీగా పడుకున్నారు? అంటే సరే భయం ..లేకపోతే ఇప్పుడు పోరాడి ప్రయోజనం ఏమీ లేదని అనుకుంటారు. కానీ ప్రభుత్వానికి మేలు జరిగే అంశాలపై పోరాడుతున్నారు. అలాంటి వాటిపై ఎంత ఎక్కువ చర్చ జరిగితే ప్రభుత్వానికి మేలు జరిగుతుందో అలాంటి అంశాలను ఎంచుకుని రాజకీయాలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీల అంశంపై వైసీపీ చేస్తున్న పోరాటం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. టీడీపీ కోసం పోరాటం చేస్తున్నట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటు వరం చేస్తున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. తాను కట్టించేశానని ? వాటిని అమ్మేస్తున్నారని అంటున్నారు. తాను కట్టించిన వాటిని చూసేందుకు ప్రత్యక్ష పర్యటనకు వెళ్తున్నారు. ఆయన ఎంత మాత్రం కట్టించారో అందరూ చూశారు. ఇంకా పునాదులు కూడా దాటలేదు. భవనాలు కడితే సరిపోదు.. మెడికల్ కాలేజీ అంటే.. ఓ వ్యవస్థ ఉండాలి.. క్వాలిటీ విద్య ఉండాలి.. అవి లేకపోతే ఇంజినీర్లు వచ్చినట్లుగా డాక్టర్లు వస్తారు..కానీ ప్రయోజనం ఏమిటి?. ఈ మాత్రం సాధారణ ప్రజలకూ తెలుసు. ప్రభుత్వ ఆస్పత్రులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారు. అదే ప్రైవేటులో ఉంచి పేదలకు ఉచితంగా సేవలు .. అతి తక్కువకు నాణ్యమైన వైద్యం అందించే ఏర్పాటు చేస్తే ఎంత బాగా ఉంటుందో ప్రజలకు తెలుసు. అందుకే వైసీపీ.. మెడికల్ కాలేజీల ఇష్యూకు ప్రజల్లో స్పందన లేదుఅదే సమయంలో వైద్య విద్య అనే దానికి చాలా మందికి డిస్ కనెక్ట్ అయిపోయారు. కేవలం డాక్టర్ టార్గెట్ పెట్టుకుని ఏళ్ల తరబడి ప్రయత్నించేవారు స్వల్పమే. అలాంటి వారికి ఇప్పుడు ఉన్న విధానం మంచిదే అనిపిస్తోంది. పీపీపీకి ఇచ్చినా అందులో ప్రభుత్వం చేతిలో పూర్తిగా ఉన్నప్పుడు ఉన్న కోటాలోనే సీట్ల కేటాయింపు ఉంటుంది. పేదలకు ఒక్క సీటు కూడా నష్టం జరగదు. జగన్ రెడ్డి ఇచ్చిన జీవో ప్రకారమే ఉంటాయి. మరి ఎక్కడ అన్యాయం జరుగుతుందన్నది వైసీపీ చెప్పలేకపోతోంది. ఇప్పుడు మెడికల్ కాలేజీల వల్ల ఏమైనా చర్చ జరిగితే.. పీపీపీ మంచిదే అన్న వైపే జరుగుతున్నాయి. ఇది వైసీపీ .. టీడీపీకి చేసిన మేలు.ఎక్కువ మంది ప్రజల్ని



ప్రభావితం చేసే అంశాలపై రాజకీయం చేసి.. తమ బలం పెంచుకోవాలని ఏ ప్రతిపక్షమైనా అనుకుంటుంది. కానీ వైసీపీ తీరు భిన్నంగా ఉంది. ప్రభుత్వం చేసే పనుల్లో మంచి ఎక్కువ గా ఉందని.. అందరికీ తెలిసేలా చేయడానికి.. చర్చ జరిగేలా చేయడానికి రాజకీయాలు చేస్తోంది. వైసీపీ ఇంతలా ఎందుకు సరెండర్ అవుతుందోనని .. కరుడు గట్టిన వైసీపీ నేతలు కూడా ఫీలవుతున్నారు. ఇలాంటి రాజకీయాలు చేయ డం కన్నా.. ఇంట్లో పడుకోవడం మంచిదని అనుకుంటున్నారు.

**జగన్ యూరప్ టూర్ ? ఈ సారి ఎంత మంది ?**

జగన్ రెడ్డి వచ్చే వారం మూడు రోజుల షో చేసి యూరప్ వెళ్లబోతున్నారు. ఒక రోజు పార్టీ నేతల సమావేశంలో పాత స్క్రిప్ట్ చదవనున్నారు. మరో రోజు ఓ పెళ్లికి వెళ్లి సీఎం సీఎం నినాదాలు చేయించుకోనున్నారు. మరో రోజు అనకాపల్లిలో తాను కట్టేశానని చెప్పుకుంటున్న మెడికల్ కాలేజీని చూసి రానున్నారు. ఆ తర్వాత యూరప్ పర్యటనకు వెళ్తారు. నెలాఖరులోనే వస్తారు. అయితే ఈ సారి ఆయన పర్యటనలో ఉండగా ఎంత మంది ఎంపీలు రాజీనామా చేయబోతున్నారు అనే చర్చ ప్రారంభమయింది.గతంలో ఆయన ఓ సారి విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు విజయసాయిరెడ్డి గుడ్ బై చెప్పారు. అంతకు ముందు ఇద్దరు ఎంపీలు అలాగే రాజీనామా చేశారు. ఈ సారి యూరప్ పర్యటనకు వెళ్తూంటే ఎవరు గుడ్ బై చెప్పబోతున్నారన్న గుసగుసలు అందుకే ప్రారంభమయ్యాయి. రాంకీ సంస్థల యజమాని.. జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పై గతంలోనే ప్రచారం జరిగింది. కానీ ఆగిపోయారు. పెద్దగా ఖండించలేదు. అలాగే మరో ఇద్దరు ఎంపీలపైనా అనుమానాలు ఉన్నాయి.తన పార్టీ నేతల్ని జగన్ రెడ్డే బీజేపీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ దగ్గర నుంచి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొంది.. ఇలా ఎంపీలను ఆ పార్టీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. జగన్ దేశంలో లేకపోతే సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు చేయాల్సిన రాజకీయాలు చేస్తారు. అందుకే.. ఖచ్చితంగా కొన్ని కీలక పరిణామాలు ఉంటాయని మాత్రం గట్టిగా నమ్ముతున్నారు

# ముద్రగడకు కీలక పదవి

**కాకినాడ :** వైసీపీలో పార్టీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభానికి జగన్ పెద్దబాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న కాలంలో ఆయనకు పార్టీలో కీలకమైన పదవి ఇస్తారని అంటున్నారు. ప్రధానంగా కాపు సామాజికవర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ముద్రగడకు కీలక పదవి ఇవ్వాలని జగన్ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో బాధపడుతూ కొన్నాళ్లు ఇబ్బందిపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కిర్లంపూడిలోని ఆయన సొంత నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రెండు మూడు నెలల్లో ఆయన యాక్టివ్ అయినవెంటనే ముద్రగడకు కీలక బాధ్యతలను అప్పగిస్తారని అంటున్నారు.... ఇప్పటికే శాసనమండలిలో విపక్ష నేతగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నియమించారు. ఆయన కూడా కాపు సామాజికవర్గమే.అయితే ఆయన ఉత్తరాంధ్ర జిల్లా నేతగానే గుర్తిస్తారు. ప్రధానంగా ఎక్కువ స్థానాలున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలపై బొత్స సత్యనారాయణకు పట్టు లేదు. దీంతో ముద్రగడకు ముఖ్యమైన పదవిని అప్పగించి ఆ రెండు జిల్లాల్లో పర్యటించేలా జగన్ వర్క్ అవుట్ చేస్తున్నారని సమాచారం. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకర్గాలను ముద్రగడ తిరగడమే కాకుండా ఇటీవల జరిగిన పరిణామాలను కూడా వివరించేందుకు ముద్రగడను ఉపయోగించుకోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ముద్రగడ తో కొంత ఈ రెండు జిల్లాల్లో పార్టీకి హైప్ వస్తుందని భావిస్తున్నారు. .. ఇటీవల అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో పాటు.. తర్వాత చిరంజీవి చేసిన ప్రకటన కూడా కాపు సామాజికవర్గంలోకి బలంగా వెళ్లింది. కాపు సామాజికవర్గంలో అత్యధిక మంది నందమూరి బాలకృష్ణ మీదనే అసంతృప్తిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇది కూటమిపై పడు?తుందా? ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై దాని ప్రభావం ఉంటుందన్న అభిప్రాయంతో వైసీపీ ఉంది. చంద్రబాబు నాయుడు సభలో ఉండి చిరంజీవి చేసిన వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించకపోవడం, పవన్ కల్యాణ్ కూడా చిరుపై చేసిన వ్యాఖ్యలపై రెస్పాండ్ కాకపోవడంతో ఉన్న అసంతృప్తిని ముద్రగడ ద్వారా క్యాష్ చేసుకోవాలన్నది జగన్ ఆలోచనగా ఉంది. మరి జగన్ ఆ రెండు జిల్లాలకు సంబంధించి ఎలాంటి పదవి ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ముద్రగడను ఇప్పటికే పీఏసీ మెంబర్ గా ఉన్నారు. త్వరలోనే కీలక పదవి ఆయన దరి చేరబోతుందన్న వార్తలు అందుతున్నాయి.

## విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణం

-మొదటిపేజీ తరువాయి

సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్ఎండీ ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.

**త్వరలో అందుబాటులోకి 100 స్వచ్ఛరథాలు: సీఎం చంద్రబాబు**

రాష్ట్రాన్ని జనవరి 1 నాటికి వ్యర్థాల రహితం(జీరో వేస్ట్)గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో 100 స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యార్థుల్లో చెట్లు పెంచే అలవాటును ప్రోత్సహిస్తున్నామన్న ఆయన.. యూజ్ -రికవర్- రీయూజ్ పాలసీని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## 2019లో తెదేపా గెలిచి ఉంటే..

## 2022 నాటికే పోలవరం పూర్తయ్యేది

**దిల్లీ:** వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జల్‌శక్తి మంత్రి నేతృత్వంలో దిల్లీలో కీలక సమావేశం జరిగింది. ప్రాజెక్టు పురోగతి, నిధులు విడుదల, పునరావాసంపై సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "2014-19 మధ్య పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. వైకాపా హయాంలో పోలవరం విధ్వంసం జరిగింది. ప్రాజెక్టు భవితవ్యాన్ని గత సీఎం ప్రశ్నార్థకంగా మార్చారు. పడకేసిన పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది. సీఎం చంద్రబాబు తొలి క్షేత్రస్థాయి పర్యటన కోసం పోలవరానికి వెళ్లారు. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. నూతన డయాఫ్రమ్ వాల్ పనులు 56 శాతం పూర్తయ్యాయి. భారీ వర్షాలు పడుతున్నా పనులు ఆగలేదు. గడువులోగా పోలవరం పూర్తి చేయాలనే చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. 2019లో తెదేపా గెలిచి ఉంటే.. 2021-22 నాటికే పోలవరం పూర్తయ్యేది. వైకాపా హయాంలో రివర్స్ టెండరింగ్ పేరిట పోలవరం పనులు ఆపేశారు" అని మంత్రి విమర్శలు గుప్పించారు.

## వ్యూహం లేని ప్రచారం..

**విజయవాడ :** వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది.2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, "హద్దులు దాటొద్దు" అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది.ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను



**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు. దసరా సందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# 13 న పెండింగ్ బిల్లులు, జీతాల మీద అంగన్వాడీ ల మహా ధర్నా

**ప్రతి వర్కర్ కి 50 వేల నుండి 60 వేలు పెండింగ్ అప్పులతో నాలుగు నెలలుగా తీవ్ర మనో వేదనలో అంగన్వాడీలు**
**చేతులెత్తేసిన అధికారులు పోరాటానికి, సిద్ధమైన అంగన్వాడీలు**
**సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు**



**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గత నాలుగు నెలలుగా అంగన్వాడీ లకు సెంటర్ అద్దెలు, 5 నెలలు కూరగాయల బిల్లులు, రెండు నెలలుగా వేతనాలకొరకు సోమవారం 13 వ తేదీ రాయచోటి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. సోమవారం రాయచోటి ఐసీడీయస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు నాయకురాళ్ల తో సిద్దమ్మ అధ్యక్షతన సీడీపీఓ శశికళ అంగన్వాడీల సమస్య లమీద జాయింట్ మీటింగ్ నిర్వహించి ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడం వలనే బిల్లుల జాప్యం జాతుగుతున్నదని నా చేతి లో ఏమి లేదని తెలపడం తో నాలుగు నెలలుగా పస్తులున్న అంగన్వాడీ లు సోమవారం ప్రభుత్వ తో ఆకలి పోరాటానికి సిద్ధమాయ్యారని ప్రాజెక్ట్ లీడర్ల తో కలసి రామాంజులు విలేకరుల సమావేశం లో పేర్కొన్నారు. పెరిగిన ధరలకు కనీస వేతనాలు పెంచకపోగా చెల్లించాల్సిన బిల్లులు ఇస్తే చాలనే పరిస్థితి కి అంగన్వాడీ ల ను చులకన చేసే వైసీపీ కి పట్టిన గతే పడుతుందని పండుగ పూట పస్తులు పెట్టడం సరికాద న్నారు. అర్బన్ లో ప్రతి వర్కర్ కి 60 వేలు రూరల్ లో 50 వేలు ప్రభుత్వం చెల్లించక పోవడం తో అప్పులతో అర్ధాకలి తో తీవ్ర మనో వేదనతో జీవిస్తున్నారని ప్రభుత్వం నాలుగు నెలలుగా బడ్జెట్ కేటాయించకపోతే సెంటర్ నిర్వహణ ఏ విధంగా నడపాలని ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి తెలిపారు. జీతం తో పాటు బిల్లులు నిలిచిపోవడం తో సెంటర్ యాజమాన్యం తో ఇబ్బదిగా ఉన్నట్లు పేర్కొన్నారు. బియ్యం కందిపప్పు ఆయిల్ రేషన్ డీలర్లు అధికారుల మీద అధికారులు డీలర్ల మీద చెబుతూ 6 దినాలుగా స్టాక్ సెంటర్ కి చేర్చలేదని దీనికి పీడీ గారు బాధ్యత వహించి సకాలంలో స్టాక్ ఇచ్చి పేద పిల్లలకు పౌష్టికహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 13 మంది వర్కర్స్ కి పెండింగ్ హానరోరియం చెల్లిచడం లో జరుగుతున్న జాప్యం మీద మండిపడ్డారు. శనివారం లోగా పెండింగ్ బిల్లులు జీతాలు విడుదల చేసి అంగన్వాడీ లకు బాసటగా నిలవాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు సుమలత విజయమ్మ సురేఖ భూదేవి శంకరమ్మ పద్మజ షబాన కళావతి పీరమ్మ శ్రీదేవి లు పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు




**దిల్లీ:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

**ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు ఉంటే..**

బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు "ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం" అని తెలిపారు.

ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు..**

ఏడు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంతా, ఝూర?ండ్‌లోని ఘట్‌శిలా, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్‌లోని తర్న్‌తారన్, మిజోరంలోని దంపా, ఒడిశాలోని నౌపాఢాతోపాటు జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని బద్గామ్, నగ్రోటా స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసీ వెల్లడించింది.

# కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు



**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకలోని ఓ గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ, ఆమె పిల్లలను స్వదేశానికి తరలించొద్దంటూ చిన్నారుల తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారులు, తమ తల్లితో గుహలో తలదాచుకుంటుంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. మిమ్మల్ని కూడా ఎందుకు దేశం నుంచి పంపించకూడదో చెప్పాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు వెనక్కు తీసుకోవాలని తేల్చి చెప్పింది నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది. రెండు నెలలుగా ఆమె గుహలోనే తలదాచుకుంటోందని పోలీసులు తెలిపారు. వారి వద్ద సరైన పత్రాలు ఏవీ లేవని అన్నారు. ప్రస్తుతం వారు పోలీసుల సంరక్షణలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రష్యా కాన్సులేట్ వారికి ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్స్‌ను కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇజ్రాయెలీ జాతీయుడు డ్రోర్ ష్లోమో గోల్డ్‌స్టీన్ అనే వ్యక్తి ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను ఆ చిన్నారుల తండ్రినని తెలిపాడు. బిడ్డలను రష్యాకు తరలించకుండా కేంద్రానికి మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును అభ్యర్థించారు. ఏడాది క్రితమే ఆయన తన బిడ్డలు కనిపించట్లేదంటూ గోవాలోని పానాజీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. రష్యన్ మహిళ, ఆమె పిల్లలను కేంద్ర ప్రభుత్వం స్వదేశానికి తరలించొచ్చని తెలిపింది. ఇంతకాలం వారు గుహలో ఎందుకున్నారనే ప్రశ్నకు గోల్డ్‌స్టీన్ సంతృప్తికర సమాధానం ఇవ్వలేకపోయారని పేర్కొంది. తాను రష్యాకు వీలైనంత త్వరగా వెళ్లిపోయేందుకు నీనా కూడా సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ గోల్డ్‌స్టీన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా కోర్టు మళ్లీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఇలా కోరేందుకు మీకున్న హక్కు ఏమిటి? మీరు ఎవరు? మీరు ఆ బిడ్డలకు తండ్రి అనేందుకు అధికారిక డాక్యుమెంట్ ఉంటే చూపించండి. అసలు మిమ్మల్ని దేశం విడిచి వెళ్లాలని మేమెందుకు ఆదేశించవద్దో ముందు చెప్పండి' అని న్యాయస్థానం ఆగ్రహించింది. పిల్లలు గుహలో ఉంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. 'ఎవరు పడితే వారు ఇక్కడికి వచ్చి ఉండిపోతున్నారు. ఇలాంటి వారికి భారత్ స్వర్గ ధామంగా మారిపోయింది' అని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషన్ను ఉపసంహరించుకోమని గోల్డ్‌స్టీన్‌కు స్పష్టం చేసింది.

## నేటి సమాజంలో...బామ్మలు బరువవుతున్నరు!



**జి.కొండూరు:(సెప్టెంబర్ 06,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** అనగనగా ఒక రాజు.. ఆ రాజుగారికి ఏడుగురు కొడుకులు..' అంటూ చిన్నారులను ఊహాలోకంలో విహరింపజేసే నీతి కథలు కనుమరుగవుతున్నాయి.అలాగే పెరిగిన సాంకేతికత.. అందు బాటులోకి వచ్చిన ఆధునికతకు తోడు ఫ్యాషన్ పోకడల కారణంగా ఇంట్లో రామకోటి రాసుకుంటూ సేదతీరాల్సిన నానమ్మ, తాతయ్యలు ఇంటికి దూరంగా వృద్ధాశ్రమాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఒకప్పుడు సాయంత్రమైందంటే బామ్మలు మనవలు, మనవరాళ్లని చంకనెత్తుకొని 'చందమామ రావే.. జాబిల్లి రావే..' అంటూ ఆకాశంలో జాబిల్లిని చూపిస్తూ గోరు ముద్దలు తినిపించేవారు. తర్వాత ఒళ్లో పడుకోబెట్టుకొని జోకొడుతూ చందమామ కథలు చెబుతూ వారిని నిద్రపుచ్చేవారు.కొన్నేళ్ల క్రితం అమ్మానాన్నలు మందలిస్తే పిల్లలు నానమ్మతాతల పంచన చేరేవారు. వారిపై ఫిర్యాదు చేసేవారు. అప్పుడు వారు కొడుకుకోడళ్లను సున్నితంగా మందలించేవారు. దీంతో పిల్లలు సంతోషపడే వారు. 'మళ్లీ మా జోలికొస్తే నానమ్మకు చెప్తా" అన్నట్టు చూసేవారు. అది వారికొక ఆనందాన్ని అలాగే పెద్దలను, అతిథులను ఎలా గౌరవించాలో.....విడమర్చి చెప్పేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేక అతిథులకు పిల్లలు కనీస మర్యాద కూడా ఇవ్వడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోవాలంటే అనేకం ఉన్నాయి. కారణం ఏదైనా నేటి పిల్లల్లో నానమ్మతాతయ్యలు దగ్గర లేని లోటు స్పష్టంగా కనబడుతోందని చెప్పవచ్చు.అరుగులపై కూర్చొని పిల్లలందరినీ ఒక్కచోటికి చేర్చి అమ్మమ్మలు, నాన్నమ్మలు చెప్పే అలనాటి కథలు అంత రించిపోతున్నాయి. బామ్మలు చెప్పే జోకులతో నవ్వుల పువ్వులు విరబూసే చిన్నారులు ఇప్పుడు నైతిక వికాసా నికి దూరమై పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే దాకా పుస్తకాలతో కుస్తీపడుతున్నారు.అలాగే ఒక అప్పుడు పొద్దంతా పాఠశా లలో, సాయంత్రం ట్యూషన్లలతో బిజీగా గడిపే చిన్నారు లు.....రాత్రిళ్లు భోజనం చేశాక కాస్త విరామం దొరికితే చా లు సెల్‌ఫోన్లు పట్టుకోవడమో లేక టీవీలకు అతుక్కు పోవడమో జరుగుతోంది తప్ప బుద్ధి, భాష, నైతిక వికా సంపెంపొందించుకునే ధ్యాస కరువైపోతోందని చెప్పువచ్చు.దీంతో బాల్యం నుంచే చిన్నారులు ఒంటరి జీవితాన్ని అనుభ వించాల్సిన దుస్థితి నేటి తరం పిల్లలకు దాపురిస్తోంది.ప్రస్తుతం చిన్నకుటుంబాలు పెరిగిపోతున్నాయి. ఇరు కు గదుల అపార్ట్‌మెంట్‌లలో జీవిస్తున్నారు. తల్లిదండ్రు లు ఉద్యోగాలు, వ్యాపారాలతో బిజీ జీవితం గడుపుతు న్నారు. దీంతో కొంతమంది అమ్మమ్మ, నానమ్మ, తాత య్యలు పల్లెటూర్లల్లో నివసిస్తుండగా మరికొంత మంది వృద్ధాశ్రమాల్లో చేరుతున్న పరిస్థితులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇక బాబాయ్‌లు, పిన్నీలు, పెద్దమ్మ, పెద్దనాన్నల కుటుంబాలు ఎక్కడెక్కడో స్థిరపడిపోతుండటంతో ఉమ్మడి కుటుంబాల ఊసేలేకుండా పోతోంది.మూడు దశాబ్ధాల క్రితం వరకు ఉమ్మడి కుటుంబా లు పల్లె వాతావరణాకి ప్రతీకలుగా నిలుస్తుండేవి.. అన్న, తమ్ముడు.. పెద్దనాన్నా.. బాబాయి.. పెద్దమ్మలు, చిన్నమ్మలు, చిన్నతాత, పెద్దతాతలు ఇలాంటి ఆత్మీయ అనుబంధాలు ఎక్కడ చూసినా కనబడేవి. క్రమశిక్షణకు మారుపేరుగా.. మర్యాదలకు ఆలంబనగా దర్శనమిస్తుండేవి. ఒకప్పుడు పెద్దవాళ్లు ఎక్కడ కనిపించినా రెండు చేతులెత్తి నమస్కారం చేసే సంస్కృతి ఉండేది. ఇప్పుడు వాడెవడైతే నాకేంటి అనుకునే దౌర్భాగ్య ధోరణికి చేరుకున్నారు పిల్లలు. సంపాదనే లక్ష్యంగా.. ఆస్తులు అంతస్తులే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నేటితరం చిన్నపాటి పట్టింపులతో కుటుంబ బంధాలను తెంచే సుకుంటున్నారు. ఏడాదికోసారి పండుగలకో.. పబ్బాల కో.. పెళ్లిళ్లలోనే కలుసుకున్నప్పుడు కూడా సమీపబం ధువులు, రక్తసంబంధీకులతో ఆత్మీయ పలకరింపులు కరువై.. ఎడమొహం పెడమొహాలతో తప్పించుకుపోతున్నారు. అయితే సరిగ్గా ఇలాంటి సందర్భాల్లోనే ఇంట్లో ఉండే పెద్దలు ఇటు వంటి సమస్యలను పరిష్కరించి ఇద్దరి మధ్య దూరా లను తగ్గించి ఆత్మీయ తను అతికించేవారు. కానీ దురదృష్టవశా త్తు ఇప్పుడా పరిస్థితి లేదు. ఇంట్లో ఉండాల్సి న వృద్ధులను వృద్ధశ రణాలయాలకు సాగనం పుతుంటే రక్తసంబంధాలు మృగ్యమైపోతున్నాయి. ఫలితంగా కుటుంబాల్లో ఇన్నాళ్లు నెలకొన్న గౌరవ మర్యాదలు ఇపుడు కనుమరుగవుతున్నాయి.అలాగే పెద్దలు దూరంగా ఉండడానికి కారణాలు అనేకం ఉంటున్నాయి.ఇరుకు ఇళ్లల్లో ఉండలేక కొందరు, ఇరుగుపొరుగు వారితో ముచ్చట్లు కరువై మరికొందరు, పట్నం వాతావరణం పడక మరికొందరు ఉంటే, కొడుకు కోడళ్లతో పొసగక మరింతమంది కుటుంబాలకు దూరం గా ఉంటున్నారు.ఉద్యోగ రీత్యా నేడు కొంతమంది దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడో ఉంటున్నారు.అంతదూరం వెళ్లలేక కొందరు పుట్టిన ఊళ్లకే పరిమితమవుతున్నారు.అలనాటి సీసీ కెమెరాలు వాళ్లే..ఇంటి ముందున్న పొడవైన పెద్దపెద్ద అరుగుల మీద పొద్దస్తమానం కూర్చుని కబుర్లు చెప్పుకునే బామ్మల నిఘా వ్యవస్థ మామూలుగా ఉండదనే విషయం! నేటి తరానికి తెలియకుండా పోతోంది. వీధుల్లో కూర్చున్నట్టే కూర్చునే బామ్మలు ఓ చెవిని ముచ్చటవైపు మరో చెవిని రెండు కళ్లను వీధుల్లో జరుగుతున్న తతంగాలపై నిఘా పెట్టేవారు. ఎవరు ఎవరితో తిరుగుతున్నారు.. ఎవరెవరితో ఏ రకమైన ముచ్చట్లు పెడుతున్నారో కనిపెట్టి అయినవాళ్ల చెవిలో ఇట్టే వేస్తుండేవారు. దీంతో పిల్లల్లో చెడుప్రవర్తన, విచ్చలవిడి తత్వానికి అడ్డుకట్టలు పడుతుండేవి. దొంగతనాలకు పాల్పడే వాళ్ల కదలికలను గమనిస్తుండేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులను చెప్పే వీలు లేకుండా వృద్ధులను శరణాలయాల్లోకి పంపించడం వల్ల అసలు వీధుల్లో, ఇంట్లో ఏం జరుగుతుందో పసిగట్టి చెప్పే దిక్కులేకుండా పోతోంది. దీంతో ఇళ్లల్లో ఇంటి ముందు సీసీ కెమెరాలను బిగించుకునే పరిస్థితులు దాపురిస్తున్నాయని చెప్పువచ్చు.

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'..

**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం నాడు బీహార్ ఎన్నికల్లో పోటీచేసే 11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు 'ఆప్' గత జూలైలో ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ, బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. 'ఆప్' సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా బీహార్ ఎన్నికల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ధృవీకరించారు.

బీహార్ ఎన్నికల్లో పోటీచేయబోయే 11 మంది అభ్యర్థుల జాబితా..

డాక్టర్ మీరా సింగ్ – బెగుసరాయ్ (బెగుసరాయ్)
యోగి చౌపాల్ – కుశేశ్వరస్థాన్ (దర్భంగా)
అమిత్ కుమార్ సింగ్ – తారయ్య (సరణ్)
భాను భారతీయ – కస్బా (పూర్ణియ)
శుభదా యాదవ్ – బేనిపట్టి (మధుబని)
అరుణ్ కుమార్ రజక్ – ఫుల్వారీ షరీఫ్ (పట్నా)
డాక్టర్ పంకజ్ కుమార్ – బంకీపూర్ (పట్నా)
అష్రఫ్ ఆలం – కిషన్‌గంజ్ (కిషన్‌గంజ్)
అఖిలేష్ నారాయణ్ ఠాకూర్ – పరిహార్ (సీతామర్హి)
అశోక్ కుమార్ సింగ్ – గోవింద్‌గంజ్ (మోతిహారి)
మాజీ కెప్టెన్ ధరమ్‌రాజ్ సింగ్ – బక్సర్ (బక్సర్)

2020 బీహార్ ఎన్నికల ఫలితాలు ఇలా..

మునుపటి(2020) బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొదటి దశ అక్టోబర్ 28, రెండవ దశ నవంబర్ 3, మూడవ దశ నవంబర్ 7. ఫలితాలు నవంబర్ 10 న ప్రకటించారు. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వెల్లడించిన వివరాల ప్రకారం, 2020 బీహార్ ఎన్నికల్లో ?మొత్తం పోలింగ్ శాతం 57.05గా ఉంది. మొదటి దశలో 55.68 శాతం, రెండవ దశలో 55.70 శాతం మూడవ దశలో 59.94 శాతం నమోదయ్యాయి. నాటి బీహార్ ఎన్నికల్లో అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్ డీఏ) 125 సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. రాష్ట్రీయ జనతాదళ్ నేతృత్వంలోని మహా కూటమి 110 అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకుంది.

## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం

తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక 'అంద్రోత్' భారత నౌకాదళంలో చేరింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో రెండో 'యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంద్రోత్' జలప్రవేశం చేసింది. నేవీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధర్కర్ ఆధ్వర్యంలో దీన్ని కమిషనింగ్ చేశారు. భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో

# స్వచ్ఛ అన్నమయ్య జిల్లా నిర్మాణంలో భాగ స్వామ్యమైన స్వచ్ఛ సైనికులందరికీ ధన్యవాదాలు





**పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**అన్నమయ్య జిల్లాను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్న ప్రతి ఒక్క ఒక్కరికి ధన్యవాదాలు**

**టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** స్వచ్ఛ అన్నమయ్య జిల్లా నిర్మాణంలో భాగ స్వామ్యమైన స్వచ్ఛ సైనికులు అందరికీ ధన్యవాదాలు తెలిపి, పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని స్వచ్ఛతపై అవగాహన ప్రతి ఇంటి నుండి ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ నికాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి లోని సుధా ఫంక్షన్ హాల్ లో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2014 నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ తారీఖున స్వచ్ఛభారత్ దివస్ గా జరుపుకుంటున్నామని స్వచ్ఛత మరియు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు గాంధీ మహాత్ముడు పుట్టిన రోజును జరుపు కుంటున్నామన్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి భారత దేశ స్థాయిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్టోబర్ రెండో తారీఖున పూర్తి చేశారన్నారు. రాష్ట్రస్థాయిలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు జనవరి నెల నుండి ప్రతినెల మూడో శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని ఒక్కో నెల ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందని ప్లాస్టిక్ పై అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందన్నారు. గత సెప్టెంబర్ నెలలో గ్రీన్ ఏపీ అనే ఇతివృత్తంతో మూడో శనివారాన్ని స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. స్వచ్ఛ అన్నమయ్య జిల్లా నిర్మాణంలో కృషిచేసిన స్వచ్ఛ సైనికులు ఎన్జీవోలు హాస్టళ్లు మున్సిపాలిటీలు తదితర 17 క్యాటగిలలో అవార్డుల ప్రధానోత్సవం నేడు చేసుకుంటున్నామన్నారు. స్వచ్ఛతను ఒకరోజు కార్యక్రమం కాకుండా జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అది ప్రతి ఇంటిలో ప్రారంభం అవ్వాలని చిన్నపిల్లలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించి స్వచ్ఛత పరిశు భ్రతను వారి జీవితాల్లో భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలిసిపోవాలంటే 200 సంవత్సరాలు పడుతుందని ఆ విధంగా జరగకుండా ఉండాలంటే వ్యర్థ పదార్థాల సేకరణ మరియు ప్రాసెసింగ్ సాంకేతికంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. రోడ్లమీద పార్కులలో ఖాళీ ప్రదేశాలలో చెత్తను వేయరాదని ప్రజలందరికీ సూచించారు. ఈరోజు అవార్డులు తీసుకున్న ప్రతి ఒక్కరు ప్రజలందరికీ స్వచ్ఛతపై అవగాహనను కల్పించి స్వచ్ఛ అన్నమయ్య జిల్లా స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో పరిశుభ్రతను పెంచేలా చర్యలు తీసుకున్న వారందరినీ గుర్తించేందుకు అవార్డుల కార్యక్రమం ఏర్పాటుచేసిన నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛతను ప్రజలందరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగం అనంతరం రాష్ట్రస్థాయి అవార్డుల కార్యక్రమం జరుగుతుండగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అవార్డులు అందించారు. అంతకుమునుపు పలువురు అవార్డు గ్రహీతలు వారి వారి అభిప్రాయాలను హాజరైన ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం







**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి) కు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఐ ఐ ఐ టి ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానంద పాల్గొని ఉపాధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి,నేటి విద్యా వ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనాత్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు. డాక్టర్ జి.ఎన్. వివేకానంద మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనా పరమైన దృక్కోణం, మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనా పద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయ పడ్డారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఎఫ్ డి పి నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు గారికి, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్య గారికి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని ఎఫ్ డి పి సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారని తెలియజేశారు. అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

## స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలి


ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ .



**రామాపురం అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పరిధిలోని రామాపురం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషను ప్రాంగణం, పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, సిబ్బందితో మమేకమై వారి సమస్యలు, సవాళ్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషనుకు వచ్చే వృద్ధులు, మహిళలు, బాధితుల పట్ల అప్యాయంగా, ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు. నేరస్థుల పట్ల మాత్రం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించే దిశగా స్మార్ట్ పోలీసింగు ద్వారా టెక్నాలజీ వినియోగం పెంచాలని సూచించారు. స్టేషను పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా, సుందరంగా ఉంచాలని ఆదేశించారు.రామాపురం పరిధిలోని ఘాటు రోడ్లలో జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలలపై దాడులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి వినియోగం, సైబరు నేరాలు, రహదారి భద్రత అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందికి ఎస్పీ గారి సూచనలు.. విధులు సమర్ధవంతంగానిర్వహించడంతోపాటు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, పిల్లల భవిష్యత్తుపై కూడా శ్రద్ధ వహించాలన్నారు.సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంచుతూ, సమర్ధంగా పని చేసే వారికి రివార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. దర్యాప్తులో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల సమస్యలపై పోలీసులు ఎప్పుడూ జవాబుదారీతనం కలిగి స్పందించాలి

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి చర్చించారు.కుటుంబ కలహాలు, భూ-ఆస్థి వివాదాలు, తల్లిదండ్రులపై వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, సైబర్ మోసాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసాలు వంటి అనేక అంశాలపై ఫిర్యాదుదారులు తమ సమస్యలను వివరించారు.ఫిర్యాదుదారుల వినతులను పరిశీలించిన ఎస్పీ గారు, సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలు వాస్తవాలుగా తేలితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు."ప్రజలు ఎలాంటి సమస్యతో వచ్చినా వారికి న్యాయం జరిగేలా పోలీసులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు స్పష్టం చేశారు.

## స్వార్థం కోసం పెద్ద పంచాయతీని విడదీయొద్దయ్య..!

చిన్నమాచనూరు పంచాయతీలో కదిరినేనిపల్లి గ్రామం ఉండాలి..!

గ్రీవెన్స్ లో కలెక్టర్ కి వినతి పత్రం

కదిరినేనిపల్లి గ్రామస్తుడు ఒంగోలు బాలకృష్ణారెడ్డి..!



**మర్రిపాడు అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి )న్యూస్** తమ గ్రామాన్ని చినమాచనూరు పంచాయతీ నుంచి విడదీయొద్దని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కదిరినేనిపల్లి గ్రామస్తులు ఆవేదం వ్యక్తం చేశారు ఈ మేరకు గ్రామస్తులు అందరూ కలిసి నెల్లూరు కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ శుక్లను కలిసి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాలకృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ కొందరు రాజకీయ స్వలాభం కోసమో స్వార్థం కోసమో తమ గ్రామమును పంచాయతీ నుంచి విడదీయాలని చూడడం భావ్యం కాదన్నారు తమ గ్రామాన్ని విడదీస్తే తామంతా తీవ్రంగా నష్టపోతామన్నారు వెంటనే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్లు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ రాక.

ప్రధాన మంత్రి భద్రత ఏర్పాట్ల పై జిల్లా లైజనింగ్,సెక్టార్ లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మరియు

ప్రతి ఒక్కరూ విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి.

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటీల్ ఐపీఎస్ గారు




**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 06 కర్నూలు జిల్లాలో** అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు భద్రరంగా పకడ్బందీ ఏర్పాట్లు,బందోబస్తు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో లైజనింగ్ అధికారులు , సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రధానమంత్రి పర్యటన నిమిత్తం వీవీఐపీలు, డిజిపి, ఐజి,డీఐజీ స్థాయి వంటి ఐపీఎస్ అధికారులు జిల్లాకు వస్తుంటారని లైజనింగ్ ఆఫీసర్లు, సెక్టర్ ఇన్చార్జి లైజనింగ్ అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. రూట్ లు, పార్కింగ్ ప్రదేశాలు , వసతి సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్పోర్టు, రోడ్డు డైవర్షన్స్ , చెక్ పాయింట్లు, ట్రాఫిక్ నియంత్రణ పై తీసుకోవాల్సిన చర్యల పై పలు ఆదేశాలు జారీ చేశారు. సమన్వయంతో పని చేయాలన్నారు. దాదాపు 6 వేల మంది ఫోర్స్ జిల్లాకు రావచ్చన్నారు. అక్టోబర్ 13వ తేదీ ఫోర్స్ రిపోర్ట్ చేసుకుంటారన్నారు. అక్టోబర్ 14వ తేదీ ట్రయల్ రన్ నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని ఆయా నియోజక వర్గాల నుండి బస్సులలో ప్రజలు నన్నూరు టోల్ ప్లాజా దగ్గర ఉన్న రాగమయూరి లో ఏర్పాటు చేసే ప్రధానమంత్రి బహిరంగ సభ కు ప్రజలు వస్తారన్నారు. బస్సు రూట్ లలో రోడ్డు సరిగా లేని చోట గుర్తించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా సరిచేయించాలన్నారు. ప్రజల సురక్షితంగా బహిరంగ సభకు చేరుకునే రోడ్డు భద్రత పై చర్యలు తీసుకోవాలన్నారు. రేపు (మంగళ వారం) సాయంత్రం జిల్లా కు ఏపీ డీజీపీ గారు వస్తారన్నారు. బుధవారం ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు సిఐలు, ఆర్ఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో అక్రమ టపాసుల నిల్వలపై ఉక్కుపాదం

-12 టన్నుల స్టాక్ స్వాధీనం

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** వై.ఎస్.ఆర్ కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో, సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీమతి పి. భావన, ప్రొద్దుటూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్, ప్రొద్దుటూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్, ప్రొద్దుటూరు రూరల్ ఇన్స్పెక్టర్లతో కలిసి ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న క్రాకర్ (టపాసుల) గోదాములలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ముఖ్యంగా ప్రకాష్ నగర్, ఆటో నగర్, మరియు పొట్టిపాడు రోడ్డులో గల గోదాముల్లో జరిగాయి. తనిఖీల సందర్భంగా, కొన్ని గోదాముల్లో తమ లైసెన్స్ ప్రకారం అనుమతించిన పరిమితికి మించి అదనపు స్టాక్ను నిల్వ చేస్తున్నట్లు గుర్తించారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం. తనిఖీల్లో 12 టన్నుల అదనపు టపాసుల స్టాక్ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై క్రిమినల్ చర్యలు (నేరపూరిత విచారణ) ప్రారంభించాలని సంబంధిత ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. క్రాకర్ గోదాముల లైసెన్స్ హోల్డర్లకు పలు సూచనలు చేశారు.. అన్ని ఫైర్క్రాకర్ గోదాములు తప్పనిసరిగా సంబంధిత అధికారులు జారీ చేసిన చెల్లుబాటు అయ్యే లైసెన్స్లతో మాత్రమే నిర్వహించాలి. గడువు ముగిసిన లైసెన్స్లను వెంటనే పునరుద్ధరించాలిబీ లైసెన్స్ లేకుండా స్టోరేజ్ చేయడం నిషేధించబడింది. అనధికారిక నిల్వలు లేదా అనుమతించిన పరిమాణం మించి నిల్వ చేయడం అనుమతించబడదు. అగ్నిమాపక యంత్రాలు, ఇసుక బకెట్లు, మరియు నీటి డ్రమ్ములు ఆయా ప్రదేశాలలో అందుబాటులో ఉంచాలి. నిల్వ ప్రాంతాలలో ఫైర్ అలారాలు మరియు స్మోక్ డిటెక్టర్లను ఏర్పాటు చేయాలి. వేడి పెరగకుండా ఉండేందుకు సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, 24 గంటల భద్రతను నిర్వహించాలి. రెండు నిష్క్రమణ మార్గాలు (ఎగ్జిట్స్) ఏర్పాటు చేయాలి మరియు ధూమపానం నిషేధం బోర్డులను ప్రదర్శించాలి. 18 సంవత్సరాల లోపు పిల్లలను గోదాముల్లో పనికి నియమించడం నిషేధం. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే,



లైసెన్స్ రద్దు, స్టాక్ స్వాధీనం, మరియు సంబంధిత చట్టాల క్రింద న్యాయపరమైన చర్యలతో సహా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందరికీ సురక్షితమైన మరియు ప్రమాద రహిత దీపావళిని అందించడంలో సహకరించాలని, ప్రొద్దుటూరు డి.ఎస్.పి శ్రీమతి పి. భావన విజ్ఞప్తి చేశారు.

# సీఎం సహాయ నిధి పంపిణీ చేసిన టీడీపీ రాష్ట్ర యువనేత భూమా భార్గవ్ రామ్

**శిరివెళ్ల అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల కేంద్రంలోని కొల్లి జోజి అను బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 66,880 రూపాయల చెక్కును టిడిపి రాష్ట్ర యువనేత భూమ భార్గవ్ రామ్ సోమవారం పంపింణి చేశారు. కొల్లి జోజీ అనారోగ్య కారణాల ఎన్ ఐ టి సి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొందారు .ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జోజి కుటుంబానికి వైద్య సేవల ఖర్చు బారంగా మారడం వల్ల ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎస్సీ కాలనీ బూత్ కమిటీ ఇంచార్జ్ లు జి రాజు, పి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించిన చెక్కును భూమా భార్గవ్ రామ్ అందజేసి మానవతా హృదయం చాటుకున్నారని రాజు, కుమార్ తెలిపారు.గతంలో భూమా అఖిల ప్రియా మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ కాలనీలో మరో నాలుగు కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే భూమా




అఖిలప్రియ మరియు భూమా భార్గవ్ రామ్ మరియు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి ఆర్థిక సహాయం అందించి పేదల పట్ల ప్రజలు,భూమా కుటుంబానికి ఉన్న మానవత్వాన్ని చాటి చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయం నీది నుండి లబ్ధి పొందిన కుటుంబాలు ఎమ్మెల్యే అఖిల ప్రియా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన పార్లమెంట్ బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు..





పాల్గొన్న టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్..........

**చాగలమర్రి , అక్టోబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు రూపకల్పన చేశారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో ప్రజలకు ఈ కార్డుల పంపిణీలో భాగంగా చాగలమర్రి పట్టణములో 2,3 సచివాలయం పరిధిలోని 7,8,9,10వ వార్డులలో పాత రేషన్ కారుల స్థానంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్లమెంట్ బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజ్ , టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ,టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు , వీఆర్వో ఇమామ్ భాష, సుబ్బరాయుడు, మహిళా పోలీసు సాగర్ కుమారి, టైలర్ భాష, కశినేని ఓబులేసు, దాదా పీర్, షరీఫ్, ఖాదర్, భాష,బషీర్,ఫారుక్, రమణ, షహనాజ్, సిద్దయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ విజయవాడ లో ఘనంగా ముగిసిన నేషనల్ గవర్నింగ్ బోర్డ్ అండ్ కౌన్సిల్ రెండవ మీటింగ్

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** నేషనల్ గవర్నింగ్ బోర్డ్ అండ్ కౌన్సిల్ రెండవ మీటింగ్ లో ప్రత్యేకమైన ప్రశంసలు నేషనల్ ప్రెసిడెంట్ మాధవి ద్వారా రీజనల్ ప్రెసిడెంట్ తహసీనిసా బేగం అందుకున్నారు. నేషనల్ ప్రెసిడెంట్ మాధవి మాట్లాడుతూ రీజనల్ ప్రెసిడెంట్ అందరూ కూడా చక్కగా తమ రీజన్లలో కార్యక్రమాలు చేస్తూ కొత్త క్లబ్బులని నిర్వహిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రశంసలు అందజేశారు అలాగే తహసుని సాబేగం కూడా అన్ని కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తూ కొత్త క్లబ్బులని కూడా ఫామ్ చేస్తున్నందుకు తను చేసే కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయం అని కొనియాడారు ఈ మీటింగ్ ని విజయవాడలో మన కథం కృష్ణమూర్తి వైస్ ప్రెసిడెంట్ మరియు రీజనల్ ప్రెసిడెంట్ రాజేషు బాబు మరియు టీం సభ్యులు ప్రదీప్ తదితరులు కలిసి ఆర్గనైజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నేషనల్ ప్రెసిడెంట్ మాధవి గారు మరియు పాస్ట్ ప్రెసిడెంట్ మన శ్రీనివాస్ సోను గారు సెక్రెటరీ వెంకటేశ్వర్ రావు గారు మరియు గంప భరత్ గారు మరియు ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామచంద్రుడు గారు మరియు నేషనల్ బోర్డ్ మెంబర్స్ ఆదినారాయణ రెడ్డి సుధీర్ బంధం దీర్ బంధం రాథోడ్ మరియు నూనె సుదర్శన్ జానకిరామ్ తో పాటు ఎన్నేషనల్ డైరెక్టర్స్ మరియు నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్స్ అందరూ కూడా హాజరవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ముఖ్యంగా రీజనల్ ప్రెసిడెంట్లు వాళ్ళ రీజనులలో వాళ్ళ క్లబ్ ప్రెసిడెంట్ చేసిన కార్యక్రమాల యొక్క రిపోర్టు ఇవ్వడం జరిగింది మరియు రాబోయే కార్యక్రమాలని ఎలా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశాల మీద చర్చ జరిగింది ఇందుమూలంగా ఇందుమూలంగా చాలా వివిధ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేసే సామాజిక కాలం క్లబ్బులలో చేసే కార్యక్రమాల మీద మరియు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ క్లబ్ ఎలా కార్యక్రమాలు సొసైటీకి ఉపయోగపడేలా చేయాలి అనే అంశాల మీద చర్చ జరిగింది ఇందులో ఎవరైతే రీజనల్ ప్రెసిడెంట్లు చేశారు కూడా తెలియజేశారు తిరుపతికి చెందిన తహసుని సాబీగం రీజనల్ ప్రెసిడెంట్ అన్ని కార్యక్రమాలు తన రీజన్లో చక్కగా నిర్వహిస్తున్నందున తను అందరికీ ఆదర్శనీయమంటూ నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసలు అందజేశారు టీటీడబ్ల్యూఎస్ లో ట్రైన్ ది ట్రైలర్ వర్క్ షాప్ ఇన్చార్జ్ అయినా రీజన్ 19 లక్ష్మీ ప్రసన్నకు కూడా లక్ష్మీ ప్రసన్న కూడా ప్రశంసా పత్రము నీ అందజేశారు కార్యక్రమం విజయవాడలోని ఒక హోటల్లో చాలా విజయవంతంగా జరగడం జరిగింది ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన కదం కృష్ణమూర్తి వైస్ ప్రెసిడెంట్ మరియు రాజేష్ బాబులకు కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు నేషనల్ బోర్డ్ తెలిపింది ఈ కార్యక్రమం లో తహసీనిసా బేగం మాట్లాడుతూ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ని స్థాపించి సమాజానికి ఉపయోగపడేలాగా ఒక నేషనల్ బాడీ ని కూడా ఫామ్ చేసి వారి ద్వారా ఈ కార్యక్రమాలని ప్రజలకు అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు నేషనల్ గవర్నమెంట్ కౌన్సిల్ మీటింగ్




ని ఆర్గనైజ్ చేసిన నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కథం కృష్ణమూర్తి గారికి మరియు రాజేష్ బాబు గారికి మరియు ప్రదీప్ గారికి మరియు వల సభ్యులందరికీ కూడా తహసోనిస బేగం ధన్యవాదాలు తెలియజేశారు

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

– ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** అనారోగ్య పరిస్థితులతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 99 మంది లబ్ధిదారులకు 49,49,044 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను,రాజుపాలెం మండలం గాదెగూడూరు గ్రామానికి చెందిన గోన అభిషేక్ లబ్ధిదారుని 10 లక్షల ఎల్వోసీని పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్వోసీలు అందిస్తూ తానున్నానని భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రజలందరూ అండగా ఉండాలని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం పేదల మేలు కోరే మంచి ప్రభుత్వం, కష్టకాలంలో అండగా నిలిచే మానవీయ ప్రభుత్వం, ఈ కార్యక్రమంలో నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి,వద్ది బాలుడు,ఘంటసాల వెంకటేశ్వర్లు ,నూరి,కౌన్సిలర్ కమాల్ బాషా,సోమ బాలయ్య,లక్ష్మిపేట గురివి రెడ్డి,సానా వెంకట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రామాలయం దేవస్థానం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** ప్రొద్దుటూరు మండల పరిధిలోని కల్లూరు గ్రామం నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు రామాలయం దేవస్థానికి రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,చల్లా రాజగోపాల్ యాదవ్, లింగాపురం ఏ జి ఆర్



బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి,అర్కుట వేముల కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు నిరంజన్ రెడ్డి,నరసింహారావు, వెంకసుబ్బయ్య కల్లూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



**శిరివెళ్ల అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీసవేతనా ల డైరెక్టర్గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నివాసంలో శిరివెళ్ళ టిడిపి నాయకులు కొత్తపేట జక్రియ బ్రదర్స్ అరిప్ మరియు, టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య, ఉల్లి ప్రసాద్- మద్దిలేటి కేసీ కెనాల్ 16వ లాక్ నీటి సంఘం అధ్యక్షులు చిలకల రాం పుల్లయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో శాలువలతో సన్మానించిపూల బోకేను అందజేసి అభినందనలు , శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు భార్గవ రామ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో ప్రాధాన్యమున్న "కనీస వేతనాల శాఖ" డైరెక్టర్ పదవి లభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఆయన నాయకత్వంలో ఆ శాఖ పేద మరియు కార్మిక వర్గాల సంక్షేమం కోసం మరిన్ని నూతన విధానాలు, సంస్కర ణలు చేపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయన సేవలు రాష్ట్రంలోని కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో మార్గదర్శకంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**శిరివెళ్ల అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండలం మోత్కుపల్లి గ్రామంలో ప్రభుత్వం జారీ చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమావేణుగోపాల్ రెడ్డి, వీఆర్వో మల్లేశ్వరప్ప, గ్రామ కార్యదర్శి రాజా, మండల



టిడిపి ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, నంది రెడ్డి, మహేశ్వరుడు, పిడుదుల లూరథయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి కొత్త రేషన్ కార్డులను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించడం గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ డిజిటల్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబం తన హక్కులను సులభంగా పొందగలదు. కార్డు వివరాలు ఆన్లైన్లో ఎప్పుడైనా చూడవచ్చు, మార్పులు చేయవచ్చు. ఇకపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒక క్లిక్తోనే అన్ని సమాచారం అందుబాటులోకి వస్తుంది. గ్రామ ప్రజలందరూ ఈ డిజిటల్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

## అనారోగ్యంతో భూమా కుటుంబ అభిమాని మృతి

**శిరివెళ్ల అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన భూమా కుటుంబ అభిమాని షేక్ కుళాయప్ప అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి



నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

# సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఉన్న సివిల్ సప్లై గోడౌన్ ముందు సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు పత్తికొండ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో అమాలి కార్మికులు మొదటి వరుసలో ఉంటారని ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా సంక్షేమ పథకాల పేరుతో చౌక దుకాణాలకు సివిల్ సప్లై హమాలీలు సేవలు అందిస్తూనే ఉంటారని వారన్నారు. నిత్యం బరువు పనులు చేస్తున్న హమాలీలు ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదని వారు తెలిపారు. కావున వెంటనే ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పని భద్రతను కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హమాలి కార్మిక సంఘం కార్యదర్శిగా బి చంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్ తోపాటు హమాలి నాయకులు చిన్న హుస్సేన్ ఆచారి పెద్ద హుస్సేన్ లచ్చి సురేంద్ర బాలు సుధాకర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఎయిడెడ్ విద్యాసంస్థల్లో జరిగిన అక్రమాలపై యువజన విద్యార్థి సంఘాల నిరసన




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** ఆర్.సి.యం ఎయిడెడ్ విద్యాసంస్థలకు సంబంధించిన ఉపాధ్యాయ పోస్టులు రిక్రూట్మెంట్ కోసం నిర్వహించిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని పోస్టుల అమ్మకాలపై 3 మ్యాన్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆర్.సి.యం ఎయిడెడ్ పాఠశాల నందు 2023- 24, 25 కు సంబంధించిన ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం ఆర్సీఎం డయాసిస్ ద్వారా డీజిఎం జాన్సన్, చిట్టూరి నేతృత్వంలో 29 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది ఆ నోటిఫికేషన్ను పక్కన పెట్టి జాన్సన్ చిట్టూరు నేతృత్వంలో ఒక లిస్టును తయారుచేసి ఆ లిస్టు ప్రకారం దాదాపు 24 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయుల ద్వారా పోస్టులను భర్తీ చేస్తూ ఒక్కొక్క పోస్టుకు 35 లక్షల నుండి 13 లక్షల వరకు అమ్మకం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్, రాయలసీమ విద్యార్థి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండెల ఓబులేసు లు మాట్లాడుతూ నోటిఫికేషన్ తో పాటు ఎటువంటి రోస్టర్ విధానాన్ని పాటించకుండా నియామక ప్రక్రియను సరైన రీతిలో కొనసాగించకుండాపోస్టులను అమ్మకం ద్వారా భర్తీ చేస్తూ దాదాపు 6 కోట్ల 7 లక్షల రూపాయలను ఆర్సీఎం డయాసిస్ డీజి ఎం గారు తన ఖాతాలోకి బదిలీ చేపించుకోవడం జరిగింది అలాగే రోస్టర్ విధానంలో బీసీ ఏ వారిని బీసీసీ కింద అది కూడా నాన్ లోకల్ వారికి లోకల్ పోస్టులను కేటాయించి అన్ని సొమ్ము చేసుకున్న ఘనత జాన్సన్ చిట్టూరు గారిదే ఈ విషయాలపై విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గత రెండు నెలల నుండి పి జి ఆర్ ఎస్ కంప్లైంట్ల ద్వారా వినతి పత్రాల ద్వారా ఫిర్యాదుల ద్వారా జిల్లా కలెక్టర్ గారికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల వారికి జిల్లా డీఈవో గారికి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధికారులు స్పందించి త్రీ మ్యాన్ కమిటీలను ఏర్పాటు చేసి విచారణ చేయడంతో ఆర్సియం డయాసిస్ ఏయిడెడ్ పోస్టుల్లో జరిగిన అవినీతి బట్టబయలు కావడం జరిగిందని పూర్తిస్థాయిలో రోస్టర్ విధానాన్ని పాటించలేదని నోటిఫికేషన్ ప్రకారము సక్రమమైన ప్రక్రియలో ఏయిడెడ్ పోస్టులు భర్తీ కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలియపరచడం జరిగింది అలాగే జిల్లా ట్రెజరీ నందు డిటిఓ గారు ఈ అక్రమ ఉపాధ్యాయుల జీతాలను ఆపాలని జిల్లా డీఈఓ గారిని లెటర్ సిఫారసులు అడిగి ఉన్నారు దానికి ఆర్జెడి కార్యాలయం నుండి సిఫారసు లేఖను పంపించి అక్రమ ఉపాధ్యాయుల జీతాలను ఆపాలని వారిపై సమగ్ర విచారణ చేసి ఆ పోస్టులను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులు చేసే విచారణ నివేదికలను బహిర్గతం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన జాన్సన్ చిట్టూరి ఆయన బృందంపై చర్యలు తీసుకోవాలని అలాగే గత పైన డి ఈ ఓ వల పైన డిప్యూటీ డిఈఓ ల పైన చర్యలు తీసుకోవాలని ఇప్పుడు ఎటువంటి మరొక సారి ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా ఎటువంటి అవినీతికి తావ్వునివా కుండా చూడాలనిఈ ఏదైతే గతంలో తప్పుడు కులధృవీకరణ కింద ఉద్యోగం పొందారని అంబేద్కర్ అనే ఉపాధ్యాయుని పోలీస్ కస్టడీ కి అప్పగించారు అలాగే అవినీతి చేస్తూ అక్రమంగా పోస్టులు అమ్మకంకు గురి చేసిన అక్రమార్కులను పోలీస్ కస్టడికి అప్పగించాలని సందర్భంగా విద్యార్థి యువజన నాయకులు ఆర్జెడి కార్యాలయ సూపర్డెంట్ సీతారామకృష్ణ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న, ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు . రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం







**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి) కు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి. హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఐ ఐ ఐ టి ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానంద పాల్గొని ఉపాధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సి. హెచ్. రత్నకుమారి,నేటి విద్యా వ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనాత్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు. డాక్టర్ జి.ఎన్. వివేకానంద మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనాపరమైన దృక్కోణం, మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనా పద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఎఫ్ డి పి నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు గారికి, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్య గారికి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని ఎఫ్ డి పి సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారని తెలియజేశారు. అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

## భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త



**ఆళ్లగడ్డ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం ఆర్ కృష్ణాపురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మేడపై నిద్రిస్తున్న ఓలమ్మ (40) అనే మహిళను భర్త శేషగిరిరావు ఇటుకలతో తలపై కొట్టి, మేడ పైనుంచి తోసి హత్య చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. భార్య అక్రమ సంబంధం కలిగి ఉందన్న అనుమానంతో భర్త ఈ హత్యకు పాల్పడినట్లు రూరల్ సీఐ తెలిపారు. మహిళా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలియజేయడం జరిగింది.


## జిఎస్టి ని సామాన్య ప్రజలు ఉపయోగించుకోవాలి...

ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం తగ్గించిన జి. ఎస్. టి ని సామాన్య ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, అన్నారు. తగ్గిన జిఎస్టి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సోమవారం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు మరియు సెలూన్, మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, అపోలో మెడికల్ షాప్, యజమానులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి దుకాణానికి దారునికి జిఎస్టి పై అవగాహన కల్పించారు.నిత్యం ఉపయోగించే వస్తువులపై తగ్గిన పన్నులను షాప్ యజమానులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి వై. కొండలరావు, పట్టిసీమ కార్యదర్శి యు. రాజారావు,పోలవరం బిల్ కలెక్టర్ కృష్ణారావు, టి. రాజకుమారి, సచివాలయం కార్యదర్శులు ఎం. శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ ఎం. రాజబాబు, రత్నబాబు, రామకృష్ణ, మహిళా పోలీస్ వెంకటలక్ష్మి, కుమారి. ఏఎన్ఎం కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా బుక్కే. విజయ్ కుమార్ నాయక్ నియామకం






**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ఐసీసీఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా నియామకం. పోలవరంలోని చేగొండపల్లి కి చెందిన వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ని ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎస్సీ, ఎస్ టి మరియు ఉమెన్ ఎంటర్ప్రెనేర్స్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి జనరల్ సెక్రెటరీగా సౌత్ ఇండియన్ కోఆర్డినేటర్ ఆదినారాయణ ఇటీవల నియమించడం జరిగింది. దీనిలో భాగంగా, ఈ బాధ్యతను తనకు అప్పజెప్పినందుకు విజయ్ కుమార్ సౌత్ ఇండియా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు ఆంధ్రప్రదేశ్లోని ఎస్టీ, ఎస్సీ మరియు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి. నా వంతు సహాయ సహకారాలు ఎస్టీ, ఎస్సీ మరియు మహిళలల ఎదుగుదలకు కృషి చేస్తానని బుక్కే విజయ్ కుమార్ నాయక్ తెలియజేశారు.

## అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం



**అక్టోబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి? జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి:

సిపిఐ ధర్నా




**ఏమ్మిగనూరు అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలో సోమప్ప సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ధర్నా కార్యక్రమం సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లాలో కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని సీపీఐ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు రంగన్న, విజేంద్ర, రాజీవ్ మాట్లాడుతూ అతివృష్టి వలన అపారంగా నష్టపోయిన రైతులు తీసుకున్న బ్యాంక్ అప్పులను రద్దు చేయాలని అన్నారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శేషఫణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంలో రెచ్చిపోతున్న నకిలీ మద్యం మాఫియా

**కల్తీ మద్యం కేసును సిబిఐ కి అప్పజెప్పాలి**
**పేరుకే బ్రాండ్లు లోపల అంతా నాటు సరుకు**
**16 ఏండ్లు ముఖ్యమంత్రి ఉండి బాబుగారు సృష్టించి పరిశ్రమ నకిలీ మద్యం పరిశ్రమ**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్రంలో పేరుకి బ్రాండ్లు లోపలిది నాటు సరుకు ఏపీ లో కల్తీ మద్యం.అన్నమయ్యజిల్లా టు దక్షిణాఫ్రికా వయా కర్ణాటక.అంతర్జాతీయ స్థాయికి చేరింది. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. నకిలీ మద్యం దంధా.ఏడాది కాలంగా చీకటి వ్యాపారం.బడా నేతల సొంత సంపద సృష్టి.ఇదేనా మన విజన్ విజనరీ అంటే ఇదేనా చంద్రబాబు గారు. కోట్ల రూపాయల కల్తీ మద్యం వ్యాపారం. కేసును సిబిఐకి ఇవ్వాలి.నకిలీ మద్యం యూనిట్ లో రోజుకు 2000 కేసులు ఉత్పత్తి,ఒక్కో కేస్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 1000 రూపాయలు.ఒక్కో కేస్ అమ్మేది 4000.ఒక్క కేస్ మీద 3000 లాభం. అంటే ఒక్క యూనిట్ లో రోజుకు 50- 60 లక్షలు లాభం.నెలకు 45 నుంచి 50 కోట్లు రూపాయలు, గత ఎనిమిది నెలలుగా జరుగుతుంది ఈ వ్యవహారం అంటే ఒక్క యూనిట్ నుండే 400 కోట్లు రూపాయలు లబ్ది ఈ కల్తీ మద్యం గ్యాంగ్ కి.ఇంకా మూడు యూనిట్స్ ఉన్నాయని మీడియా వర్గాలు చెప్తున్నాయి, అంటే టోటల్ దాదాపు 400 కోట్ల స్కామ్.ఇది మాములు మనుషులు చేయగలిగే స్కామ్ కాదు, ప్రభుత్వం లో బలమైన వ్యక్తి ఎవరో అందదండలు ఉంటే తప్ప, ఈ జనార్దన్ వెనుక ఎవరున్నారో తెలియాలి అంటే కేసు సిబిఐ కి ఇవ్వాలి .రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి యూనిట్స్ చాలా చోట్ల ఉన్నాయని అంటున్నారు, అన్నింటి మీద విచారణ జరగాలి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కేసు సిబిఐకి ఇవ్వాలి నిజ నిజాలు తీర్చాలి. పదహారేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న బాబు గారు రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు ఏమన్నా ఉన్నది అంటే అది కేవలం కల్తీ మద్యం పరిశ్రమ తప్ప మరొకటి లేదు ఇది బాబు గారు పదహారేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడు తెచ్చిన పరిశ్రమ. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఆయన సాధించిన ఘనకార్యం ఇది కూటమి ప్రభుత్వంలో సాగుతున్న కల్తీల వ్యవహారం. వీటన్నిటిని కూడా సిబిఐ ఇంకోరివేసి నిజమైన ముద్దాయిలను శిక్ష పడేలా చూడాలి లేదనుకుంటే వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీన్ని మళ్లీ సిబిఐ ఇంకోరి వేసి తప్పు చేసిన వాళ్లకు తప్పక శిక్ష అనుభవించక తప్పదు ఆరోజు. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. టెండ్ యూనియన్ అధ్యక్షుడు అశోక్. ప్రభుత్వం పై ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను పిపిపి పద్ధతిలో నిర్మాణాల ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్మాణాలను చేపట్టడానికి చేసుకునే ఒప్పందాలను ఉపసంహరించుకోని, ప్రభుత్వ ఆధ్వర్యం లోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో శ్రీనివాస్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైయస్సార్సీపి ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 8,500 కోట్ల రూపాయల బడ్జెట్తో నిర్మాణాలు చేపట్టడం జరిగినది.వీటిలో నంద్యాల, పులివెందుల,ఏలూరు, పాడేరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం ఈ ఆరు ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేసి క్లాసులను నిర్వహించడం జరుగుతున్నది.మిగిలిన 11 ప్రభుత్వం మెడికల్ కాలేజీలు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిధులు లేవని సాకుతో 15 నెలలుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఆగిపోవడం జరిగినది.సెప్టెంబర్ 10,2025 తారీకున రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పులివెందల, ఆదోని ,మార్కాపురం, మదనపల్లి, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ఈ 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వా మ్యంతో పిపిపి పద్ధతితో నిర్మిస్తూ వారికి 33 సంవత్స రాలు లీజ్ అగ్రిమెంట్ ఇస్తూ, మరో 33 సంవత్సరాలు రెన్యువల్ చేసుకోవడానికి అవకాశాన్నిస్తూ తీర్మానం చేయడం జరిగినది.ప్రభుత్వ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకి స్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు,వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు,రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరుగుతున్నది. ఇప్పటికే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణానికి దాదాపుగా 3000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగినది.మిగిలిన 5000 నుండి 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయి దాదాపుగా 4,735 ప్రభుత్వ మెడికల్ సీట్లు వచ్చే పరిస్థితి ఉన్నది.పిపిపి పద్ధతి లో మెడికల్ కాలేజీల నిర్మాణా లు చేపడితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు రిజర్వేషన్ల అమలు కాకుండా తీవ్రంగా అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది.గత వైయస్సార్సీపి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే కూటమి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు అధికంగా ఉండడం దీనివలన ధనిక కుటుంబాలకు చెందిన పిల్లలే డాక్టర్లు అయ్యే పరిస్థితి ఉన్నది.పిపిపి పద్ధతి లో మెడికల్ కాలేజీల నిర్మాణా లు,ప్రభుత్వ హాస్పిటల్లో మెయింటెనెన్స్ చెయ్యలేక మరలా వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వానికి స్వాధీనం చేయడం జరిగినది.అనేక రాష్ట్రాలలో పిపిపి పద్ధతిలో నిర్మించే నిర్మాణాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతున్న ది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాన్ని ఉపసంహరించుకొని,ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీ లను నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో ఆందోళన కార్యక్రమా లు చేపడతామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి,జిలాన్,రామాంజనే యులు,ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రఘు,రామకృష్ణ, భాష,విశ్వనాధ్,గోపి,సురేంద్ర, కృష్ణ, రామంజి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) నియోజవర్గం కార్యదర్శి ఆశాబి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారునికి కళాశాలలో అభినందన



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** మారుతున్న కాలానికి అనుగుణంగా మంచి అవకాశాల కోసం క్రీడాకారులు సాధన చేసి ఉజ్వల భవిష్యత్తు ను పెంపొందించుకోవాలని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామీ డిగ్రీ కళాశాలలో బీసీఏ విద్యార్థులై న జాతీయస్థాయిలో సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతక విజేత అరోన్ రొనాల్డియన్ హెూ, రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ లో పి.భాను ప్రకాష్ రెండో స్థానం పొందిన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు వారిరువురిని అభినందించి మాట్లాడారు తమ కళాశాల బీసీఏ విద్యార్థి ఆరోన్ రోనాల్డియన్ హెూ పోలాండ్ దేశంలో పోలాండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్ లో ను మరియు చైనా దేశంలో నిర్వహించిన ప్రపంచ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ను మరియు దక్షిణ కొరియాలోని ఇంచియాన్ లో నిర్వహించిన. అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ స్థాయిలోరాణించి దేశానికి పేరును తీసుకొచ్చార న్నారు.ఈ అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా ఇనుమడిం ప చేసినందుకు ప్రత్యేకంగా ఆరోన్ రోనాల్డియన్ హెూ ని అభినందించారు.అదేవిధంగా హర్యానా రాష్ట్రంలోని పక్షకుల లో జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో మిక్స్ డబుల్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారన్నారు.ఇటీవలనే రాష్ట్రస్థాయిలో విజయవాడ లో నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆరోన్ రోనాల్డియన్ హెూ బంగారు పతకం,అదేవిధంగా మరో బీసీఏ విద్యార్థి భాను ప్రకాష్ ఇదే పోటీలలో సిల్వర్ మెడల్ ను పొందిన సందర్భం గా వారు ఇరువురిని కళాశాల లో అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచ్ శేఖర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ బాషా అధ్యాపకు లు బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్లో తార స్థాయికి చేరిన అక్రమాలు



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు ముని రెడ్డి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ గెజిట్ ప్రకారం ఎగ్జిబిషన్ టికెట్ పెద్దలకు 35, పిల్లలకు 20 రూపాయలు వుండగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు దసరా పర్వదినం రోజు పెద్దలకు 100, పిల్లలకు 80 రూపాయలు, మరుసటి రోజు నుంచి పెద్దలకు 80, పిల్లలకు 50 రూపాయలతో విక్రయిస్తున్నారని వివరించారు. ఈ విషయమై తాము కమిషనర్ ను సంప్రదించినా చర్యలు శూన్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వాధికారులు అవినీతి చేయరాదని ప్రమాణాలు చేయించే ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కూడా ఆయన శిష్యులైన ఈ ఎగ్జిబిషన్ నిర్వాహకులను కట్టడి చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. గత సంవత్సరం ఆయన శిష్యుడైన ఎగ్జిబిషన్ నిర్వాహకుడు మున్సిపాలిటీకి దాదాపు 36 లక్షలు ఎగనామం పెట్టారని, కనీసం ఈ సంవత్సరమైనా మున్సిపాలిటీకి రావాల్సిన 2.25 కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి వచ్చేలా చూడాలని తెలిపారు. టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి దీనిపై స్పందించకపోవడమేమిటని ప్రశ్నించారు. ఇటీవల మైదుకూరు రోడ్డు విస్తరణ నిర్వహించారని, ఇంతలోనే రాత్రి పడిన వర్షానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో కూడా రిలయన్స్ పెట్రోల్ బంక్ జలమయమైన విషయం గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పోలీస్ స్టేషన్ భవనంపై భారీ వృక్షం


**విరిగిపడిన వివరాలను ఎస్సై శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నఅరకు ఎమ్మెల్యే మత్స్యలింగం.**



**అనంతగిరి మండలం . అక్టోబర్ 6. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు ఈదురుగాలుల వలన రెండవ తేదీ గురువారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో ఉన్న మామిడి చెట్టు విరిగిభవనంపై ఆకస్మికంగా పడడంతో భవనం పైభాగం కొంత దెబ్బ తింది ఆ సమయంలో పోలీసులు అక్కడ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ఈ విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగమత్స్యలింగం సోమవారం నాడు అనంతగిరి పోలీస్ పోలీస్ స్టేషన్ సందర్శించి అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీనివాస్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ సమస్య పరిష్కారం కొరకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు సూరి. ఎగువశోభపంచాయతీ సర్పంచ్ కొర్ర సింహాద్రి. పార్టీ నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గారు....అంబులెన్స్ ఎక్కడా...?

**అంబులెన్స్ లేక రోగులకు ఇంకెన్నాళ్లు ఈ దుస్థితి.**







**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజవర్గం పామిడి పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు దగ్గరలో ఉన్నటువంటి రెండు మండలాల ప్రజలు ఆరోగ్యం నిమిత్తం పామిడి మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఎక్కువ సంఖ్యలో తరచూ రోగులు వస్తున్న ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఒక్క అంబులెన్స్ కూడా లేకపోవడం పామిడి మండల ప్రజలు చేసుకున్న దురదృష్టమని భావిస్తున్నారు. అదేవిధంగా అంబులెన్స్ లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కేంద్రానికి రోగులను త్వరితగతిన తరలించలేకపోవడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారని లేదా వేరే ఇతర మండలాల ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి అంబులెన్స్ రావడానికి దాదాపుగా ఒక గంట నుండి రెండు గంటల సమయం పడుతుందని మండల ప్రజలు నిస్సహాయతకు గురవుతున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కో రోజుకు దాదాపుగా 500 నుంచి 600 ఓపిలు కొనసాగుతున్న ఇందులో ఎంతో మంది రోగులను మెరుగైన చికిత్స కొరకు జిల్లా కేంద్రానికి తరలించడానికి ఒక్క అంబులెన్స్ కూడా లేకపోవడం చాలా బాధాకరం అని మండల ప్రజలు భావిస్తున్నారు ఈ విషయం మేరకు అటు అధికారులకు ఇటు రాజకీయ నాయకులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని రోగుల సమస్యలు ఎవరికి పట్టవా అని ఈ దుస్థితి ఇంకెన్నాళ్లు ఇలాగే కొనసాగుతుందని దీనికి నాంది పలికే నాధుడే లేడా అని పామిడి మండల ప్రజలు నిరాశకు గురవుతున్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాలకు దక్కిన “ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు.




**రుద్రవరం అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల, జిల్లా స్థాయి “స్వచ్ఛ పాఠశాల అవార్డ్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, శానిటేషన్ మరియు హైజీన్ పరిరక్షణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందని ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.మోడల స్కూల్ జేడీ తెహర సుల్తాన, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి , డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ ఏం. ఈ. ఓ రాఘవయ్య ఉపాధ్యాయా బృందం,పాఠశాల విద్యార్థులు, మరియు సిబ్బంది కి,లోకల్ నాయకులకి , పేరెంట్స్ అందరి సహకారంతో సాధించిన విజయం ఇది అని అన్నారు. ఈ అవార్డు మనందరికీ గర్వకారణం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ అవార్డు కొరకు కృషి చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# అనంతపురం జిల్లాలో ఆర్డిటీ సేవలను పునరుద్ధరించాలి

**ఆర్డిటి కు( ఎఫ్ సి ఆర్ ఏ )విదేశీ నిధులను అందకుండా చేస్తున్న కేంద్ర హోంశాఖ పై ప్రత్యక్ష కార్యాచరణ**

**సిపిఐ హెచ్చరిక అక్టోబర్ 10వ తేదీ నుండి సామూహిక దీక్షలు 18న పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన**

**రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఉద్యమంలో అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ పిలుపు**




**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలో సీపీఐ బీ.టి పక్కిరప్ప కార్యలయం నందు ప్రతిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ మాట్లాడుతూ రాయలసీమకు ప్రత్యేకిం చి అనంతపురంకి ఆర్డిటి ఒక అపన్నహస్తం,దాదాపు సమాంతర ప్రభుత్వ సేవలు ఆర్డిటి అందించింది.ఈ దేశంలో జై సల్మీర్ తర్వాత ఎడారికరణ చెందుతోన్న ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఇప్పుడు పచ్చని ఉద్యానవన పంటలను పండుతున్నాయి అన్న, అక్కడ జీవితాల్లో వెలుగులు ఉన్నాయ అన్న దానికి మూల కారణం ఆర్డిటి సంస్థ అదేవిధంగా రోడ్డుమీద వికలాంగులు ట్రైసైకిల్లో కదులుతున్నడంటే దాని వెనకాల ఆర్డిటి అనే మూడు అక్షరాల్లుంటాయి. ప్రతి పల్లెల్లో ఊరి మధ్యలో అతని విగ్రహం ఉంది. ఎందుకంటే త్వరగా భద్రా నది వరదల్లో మొత్తం ఊరంతా కొట్టుకుపోగా 386 ఇల్లు కట్టించి ఏకంగా కొత్త గ్రామాన్ని నిర్మించాడు. అదేవిధంగా ఎక్కడెక్కడ నుండో అందులు, చెవిటి, మూగ పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలుకు అనాథలు, పేదలు,కింద కులాలకు ఆర్డిటి ఒక గొప్ప ఆసరా గా ఉన్నది. చదువు,కుదరకపోతే ఆటల కోసం అక్కడ నిర్మించిన క్రీడా ప్రాంగణం ఈ దేశంలో (ఏ ఎన్ జీవో )నిర్మించలేనటి మౌలిక సదుపాయలతో నిర్మించబ డింది.వేలాది మంది స్త్రీలకు స్వయం ఉపాధి కోసం శిక్షణలు అందిస్తుంది. అదేవిధంగా పల్లెల్లో రోడ్ల త్రాగునీరు,వీధి దీపాల కోసం ప్రజలు ప్రభుత్వం వైపు కన్నా ఆర్డిటి వైపే చూడడం అక్కడ అనంతపురం పరిస్థితి. కావున ఎన్డీఏ కూటమే ప్రభుత్వం విదేశాల నుండి వచ్చేటువంటి నిధులను నిలిపివేయడం జరిగింది. దీనివల్ల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలి గే అవకాశం ఉంది. కావున (ఎఫ్ సి ఆర్ ఏ) ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్టను వెంటనే పునరుద్దరించాలి. ఏదైతే పెండింగ్లో ఉన్నటువంటి విదేశీ విరాళాలను అనుమతించి ఆర్డీటీకి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయిన ఎలాంటి ఫలితం లేకుండా పోయినది. ఇప్పటికే సంవత్సరం గడిచినది. ఆర్డిటి నిర్వహిస్తున్న హాస్పిటల్స్ మూసివేసే పరిస్థితి దాపురించినది. ప్రతి ఏడాది మెరిట్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కార్పొరేట్ చదువులకు ఆర్డిటి నిధుల కొరత వల్ల స్వస్తి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధం గా బడుగు బలహీన వర్గాల చేపట్టే ప్రజాహిత కార్యక్రమాల ను నిలిపివేసే దయనందిన పరిస్థితి ఆర్డిటి దాపురించినది అయినప్పటికీ కేంద్ర హోం శాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నందు వల్ల సిపిఐ పార్టీ ఆర్డిటి పరిరక్షణ కమిటీ,సే ఎరుతో అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను,కుల సంఘాలను, ఏకంచేసి ప్రత్యక్ష కార్యాచరణ కు పూను కొని, అక్టోబర్ 10 నుండి గుంతకల్లు మున్సిపల్ ఆఫీస్ ముందు సామూహిక దీక్షలు,చేపడుతున్నాం.18వ తేదీ పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన నిర్వహించి కేంద్ర హోంశాఖకు నిరసన తెలియ జేస్తున్నాం.ఈ ఆందోళనలు అన్ని జిల్లాలకు వ్యాప్తి చేసి ప్రజలను భాగస్వాములు చేస్తామని కామ్రేడ్ దేవర గుడి జగదీష్ కేంద్ర హోం శాఖ ను హెచ్చరించారు.ఈ పత్రిక సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, ఏఐటియుసి జిల్లా నాయకులు బి.మహేష్ పట్టణ కార్యదర్శి గోపి,రూరల్ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి గౌస్,పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు లో మంత్రి నారాయణ పర్యటన

**అక్టోబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** సోమవారం ఉదయం స్థానిక ఏసీ నగర వద్ద ఉన్న ఆధునీకిరించిన మాగుంట సుబ్బరామిరెడ్డి మున్సిపల్ పార్కును ప్రారంభించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ.. సుమారు 25 లక్షల రూపాయలతో ఆధునీకరించిన మున్సిపల్ పార్కు. నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే విధంగా కాలువలను మరమ్మతులు చేయడానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 14వ డివిజన్లోని ఆధునికరించిన మాగుంట సుబ్బరామిరెడ్డి మున్సిపల్ పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలోని 47 పార్కులకు గాను 40 పార్కులను ఆధునీకరించడం జరిగిందని మరి ఒక ఏడు పార్కులు పురోగతిలో ఉన్నాయన్నారు. మాగుంట సుబ్బరామిరెడ్డి పార్క్ లో వాకర్స్ ట్రాక్ సరిగా లేనందున దాన్ని మరమ్మతులు చేసి పకడ్బందీగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అదేవిధంగా పార్క్ కమిటీ కోరిక మేరకు మూత్రశాలలు మరియు టాయిలెట్లు ఏర్పాట్లు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు.51, 49 డివిజన్లో కూడా పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పిల్లలకు పెద్దలకు ఉపయోగపడే విధంగా పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవకాశం ఉన్నచోట బోట్ షికార్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని బోడి గాడి తోటవద్ద ఉన్న పార్క్ ని వాటర్ పార్కుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నగరంలో ప్రవహిస్తున్న వివిధ రకాల డ్రైన్ ల కు సైడ్ వాల్స్ నిర్మించుటకు మార్కింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని, సైడ్ వాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా దోమల నివారణకు అవకాశం ఏర్పడుతుందన్నారు. గతంలో 1100 కోట్ల రూపాయలు వెచ్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటుకు 960 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మరో 160 కోట్లను. నేడు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఉదాహరణకు ఉయ్యాల కాలువ రామిరెడ్డి కాలువ, తదితరములు ఉన్నాయన్నారు. అండ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం వినియోగించుకునేటందుకు నుండి ఇచ్చుటకు గాను కేవలం రూపాయి చెల్లించవలసి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పార్కులోని పలు పరికరాలను వ్యక్తి గతంగా పరిశీలించారు నగరంలో పినాకిని, చిల్డ్రన్స్ పార్క్ వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, స్థానిక కార్పొరేటర్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఇర్ఫాన్ భాష

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రభావవంతంగా ముందుకు సాగుతోంది. స్థానిక శ్రీనివాస్ నగర్ లో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో సంతకాల సేకరణ నిర్వహించారు. కేంద్ర యువనేత రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పిలుపు మేరకు ఈ ప్రచారాన్ని చేపట్టినట్లు ఇర్ఫాన్ బాషా తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ అన్న ఆలోచనతో ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ఓటర్ల హక్కుల పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇవ్వడమే లక్ష్యమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అంటే ప్రజల స్వరం. కానీ నేటి పాలనలో ఆ స్వరం వినిపించకుండా చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల జీవితం భారమైంది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోతున్నాయి. ప్రజలు తమ ఇబ్బందులను నేరుగా కాంగ్రెస్ శ్రేణులకు చెబుతున్నారు. ఈ సమస్యలు కేవలం ప్రొద్దుటూరుకే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలను వేధిస్తున్నాయి,అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న అవకతవకలు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం వంటి చర్యలు ప్రజల హక్కులను హరించే వాటే. ప్రజల గళం వినిపించే ఏకైక వేదిక కాంగ్రెస్ పార్టీనే, అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఓటు దొంగ గద్దె దిగు నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించి, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పెరుగుతున్న ధరలు, ఉద్యోగ రాహిత్యం, విద్య, వైద్యం ఖర్చులు మధ్యతరగతి కుటుంబాలపై భారమైపోతున్నాయి. ప్రజా స్వామ్యాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగులు ఎల్లయ్య, గౌస్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రసవలలో మొదటి స్థానం ఎమ్మిగనూరు కార్పొరేట్ తరహాలో వైద్యం:

డాక్టర్ సుధ



**ఎమ్మిగనూరు అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):**స్థానిక పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అమ్మకు అండగా ప్రథమంలో నిలిచి నిలుస్తున్నారు. ప్రసవాల్లో రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంటున్నారు. ఇక్కడికి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు చెందిన గర్భిణులు వస్తుంటారు. వారంతా వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన వారే. వారికి ఇక్కడి వైద్యులు కంటికి రెప్పలా చూసు కొంటున్నారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ తర హాలో సేవలందిస్తుండటంతో గర్భిణుల సంఖ్య పెరిగింది. ప్రతి నెలా 200 నుంచి 300 వరకు ప్రసవాలు చేస్తున్నారు. ఇందులో 90 శాతం సాధారణ ప్రసవాలే ఉంటున్నాయి. క్లిష్ట పరిస్థితుల్లో తప్ప శస్త్రచికిత్స చేయరు. నెలలు నిండకుండా, తక్కువ బరువున్న శిశువులను నవజాత కేంద్రంలో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. “ముగ్గురు గైనకాలజి స్థులు, నర్సులు ప్రసవాల వార్డులో పని చేస్తు న్నారు.గత కొన్ని నెలలుగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండటం ఆనందంగా ఉందని” సూప రింటెండెంట్ డా. సుధ తెలిపారు. అలాగే ప్రజలకు తెలియజేయడం అనగా సాధారణ కానుపులు, సిజరిన్ కాన్పులు ఈ రెండు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్నాయి కాబట్టి ప్రజలందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని అందరు బాగుండాలని అన్నారు.

## 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్రూ 10,100 నగదు స్వాధీనం.



**రుద్రవరం అక్టోబర్ ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి రూ10,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లుఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నక్కల దీన్నె గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా 9 మంది పేకాట రాయుళ్లు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు పేకాటముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న రేంజ్ ఆఫీసర్ ముర్తు జావాలి




**రుద్రవరం అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** అడవులు వన్యప్రాణులు సంరక్షణ చట్టాలు పై అవగాహన. అడవులు వన్య ప్రాణులు చట్టాల అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించినట్లు రుద్రవరం అటవీ రేంజ్ ఆఫీసర్ మూర్తుజావలి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ అనురాగ్ మీనా, వారి ఆదేశాల మేరక సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డిసూచనల మేరకు ప్రిన్సిపాల్ నాగేశ్వరావు సమక్షంలో తువ్వపల్లె గ్రామము లోని ఏపీమోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగముగా అడవులు మరియు వన్య ప్రాణుల సంరక్షణ గురించి మరియు అటవీ చట్టాల గురించి విద్యార్థుల కి అవగాహన కల్పించడం అయినది.అనంతరం విద్యార్థుల కి అడవులు వన్య ప్రాణి సంరక్షణ కి సంబందించి వకృత్వ పోటిలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసుల రెడ్డి , మత్తర్ భాష, రామకృష్ణ, బీట్ ఆఫీసర్లు మదన్ గోపాల్, శ్రీ సురేంద్ర గౌడ్,నరసింహ రెడ్డి , జేమ్స్ పాల్ స్కూల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం

౨ కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో ప్రజల వినతులను స్వయంగా స్వీకరించిన ఆయన, కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. పీజీఆర్ఎస్లో వచ్చే ప్రతి అర్జీని నాణ్యతతో, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాల్సెంటర్ (1100) ద్వారా వచ్చిన అర్జీలపై సమీక్ష నిర్వహించారు .జిల్లాలో గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో అవగాహన కోసం వ్యాసరచన, డిబేట్, పెయింటింగ్ పోటీలు, వీడియో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని ఏడు సబ్స్టేషన్ల పరిధిలో పీఎం కుసుమ్ పథకానికి భూ సేకరణ అగ్రిమెంట్లు బుధవారంలోగా పూర్తి చేసి, శనివారం నాటికి పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, పీడీ డిఆర్డిఏ లవన్న, ఆర్డీవో గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల పంట నష్ట పోయిన మొక్కజొన్న రైతులకు ఆదుకోండి.

**రుద్రవరం అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి . ప్రభుత్వ మద్దతు ధర క్వింటా కు 2400 రూపాయలు ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండల కమిటీ ఆధ్వర్యంలో వరుసగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల మండలంలో మొక్కజొన్న పంట వేసి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని, అలాగే ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని కోరుతూ తాసిల్దార్, వ్యవసాయ విస్తరణ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గురెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శంకరయ్య, మండల సహాయ కార్యదర్శి పి .నరేష్, శ్రీనివాసరెడ్డి తోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ రుద్రవరం మండలంలో 10వేలఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేసి, ఎకరాకు 35 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి, కౌలు 22 వేల రూపాయలు చెల్లింపు సాగు చేస్తే పంట చేతికొచ్చిన దశలో వరుసగా అధిక వర్షాలు కురవడంతో పండిన పంటలు నేలపై పడిపోయి, పొలాల్లో నీళ్లు నిలబడి మొక్కజొన్న పూర్తిగా దెబ్బతింటున్నధని ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను



క్వింటా కు 2400 రూపాయలు ప్రకటించడం తప్ప, ఆచరణలో అమలు చేయకపోవడం వల్ల మధ్య దళారులు 1700 నుండి 1900 రూపాయలకు కొనుగోలు చేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నారని, మరోవైపు పంట కోసినటువంటి రైతులు పంట ఆరబెట్టు కొనుటకు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారన్నారు. ఎన్నికల సమయాల్లో రైతుల అభివృద్ధిగురించి మాట్లాడే పాలకులు ప్రస్తుతం రైతాంగం బడే బాధల్ని, ఇబ్బందుల్ని చూసి పలకరింపు కైనా రాకపోవటం విచారకరం అని, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని, రుద్రవరం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించాలని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మధ్య దళారుల దోపిడీ వల్ల రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు ఆలస్యం చేయకుండా తక్షణం చర్యలు తీసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే దీర్ఘకాలిక చర్యల్లో భాగంగా రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలో పంటలు ఆరు బెట్టుకొనుటకు ప్రభుత్వమే ప్లాట్ ఫారమ్స్ ఏర్పాటు చేయించాలని, నూతన సాంకేతిక యంత్రా ల ద్వారా త్వరగా పంట ఆరబెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యదేచ్ఛగా బెల్టు వ్యాపారం..బెల్ట్ జోరు.. పల్లె బేజార్లు..

..పల్లెల్లో ఏరులై పాడుతున్న మద్యం..
.పట్టపగలే నేరుగా షాపుల నుంచే సరఫరా...
..బెల్టు షాపుల నిర్వాహకుల్ని వారానికి.. ఒకరిని పట్టుకొని షో చేస్తే సరిపోతుందా?..
..సరఫరా చేసే యాజమాన్యాన్ని, వదిలేసి ...సామాన్యులను బలి చేయడం. ఏంటి?
..ఉదయం 6 గంటలకే అందుబాటులో మద్యం..
..సర్కారు ఉద్దేశాలకు ఆశయాలకు తూట్లు..

**సీతారామపురం (అక్టోబర్ 6 ప్రజా జ్యోతి)** ఉదయగిరి ఎక్స్ఛేంజ్ సర్కిల్లో మద్యం అమ్మకాలలో నిబంధనలను అతిక్రమించిన బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పక నాయుడు తరచుగా అధికారులను హెచ్చరిస్తూనే ఉన్నారు. బెల్టు షాపులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించమని నిరంతరం దాడులు చేస్తూ బెల్టు షాపులు నిర్వాహకులతో పాటు సరఫరా చేసే దుకాణదారుల పై సైతం కేసులు నమోదు చేస్తామంటూ పోలీస్ కమిషనర్లు ప్రకటిస్తూనే ఉన్నారు. అయినా ఉదయగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో షాపుల దగ్గర సమయం సందర్భం లేకుండా మద్యం అమ్మకాలు పల్లెల్లో బెల్ట్ షాపుల నిర్వహణ మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. వెనుకబడిన సీతారామపురం మెట్ట ప్రాంతంలో పేదల జీవితాలతో చలగాటమాడుతూ మద్యం షాపుల యజమానులు ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసేందుకు తీవ్రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు గగ్గోలు పెడుతున్న పల్లెవాసులు ఇప్పటికే 25 నుంచి 30 పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి ఏ సమయంలో మద్యం కావాలన్నా మారుమూల ప్రాంతంలో నైనా ఈజీగా మద్యం దొరుకుతుండడమే ఇప్పుడు పేదల పాలిట నరకమై కూర్చుంది.సీతారామపురం మండలం సర్కిల్లో బెల్ట్ మద్యం ఏరులై పారుతుంది అనడానికి ఉదాహరణకు అప్పుడప్పుడు పట్టుకుంటున్న బెల్ట్ షాపుల నిర్వాహకులను పట్టుకొని మద్యం బాటిల్ తో సహా తీసుకొని రావడం చూస్తుంటే అర్థమవుతుంది. గాంధీ జయంతులు లేవు,




ప్రభుత్వం నిబంధనలు అమలు అసలే లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చూడాలని రానున్న రోజుల్లో అయిన అధికారులు బెల్ట్ షాపులను నియంత్రిస్తారో లేదో వేచి చూడాలి. రెక్కాడితే గానీ గడవని జీవితాలు ఉన్నా మెట్ట ప్రాంతంలో ఏమి చేస్తారో అని ప్రజలు కోరుతున్నారు.

# "ఆటో డ్రైవర్ల సేవలో " సభ సూపర్ సక్సెస్


హర్షం వ్యక్తం చేసిన మాజీ జడ్పీటిసి సభ్యురాలు కలివెల.జ్యోతి...

**సీతారామపురం (అక్టోబర్ 6) ప్రజా జ్యోతి** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పిలుపు మేరకు ఉదయగిరిలో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" సభ సూపర్ సక్సెస్ కావడం హర్షణీయం అని సీతారామపురం మాజీ జడ్పీటిసి సభ్యురాలు కలివెల జ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉదయగిరి అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజల నుండి అపూర్వ స్పందన కనిపిస్తూ ఉండటం ఆయన పనితీరుకు నిదర్శనం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పరిపాలనను సాగిస్తున్నదని కలివెల జ్యోతి కితాబునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్నికల హామీలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తూ ఇది ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంచి ప్రభుత్వం వేయినోళ్ల కీర్తించబడుతున్నదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానంగా మహిళల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అగ్ర తాంబూలం ఇవ్వడం బహుశా ఈ రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం అని కలివెల జ్యోతి తేల్చి చెప్పారు. మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేత, తల్లికి వందనం పేరిట ఒక ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికీ వారి తల్లుల బ్యాంక్ అకౌంట్లలో నగదును జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మరో అద్భుతమైన పథకం ఆర్టీసీ బస్సులలో "స్త్రీ శక్తి" పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన అంశమని కలివెల జ్యోతి వెల్లడించారు. మహిళల ఉన్నతికి మరింతగా తోడ్పాటును అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మహిళలు అండగా ఉన్నారనే విషయం తాజాగా వింజమూరు కేంద్రంగా జరిగిన "స్త్రీ శక్తి" విజయోత్సవ సభనిరూపణ చేసిందన్నారు. ప్రజల మనిషిగా కీర్తి ప్రతిష్టలు గడించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఒక్క పిలుపుతో వేలాదిమంది ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా ఉప్పెనలా ఉదయగిరి కి తరలిరావడం ఉదయగిరి రాజకీయ చిత్రపటంలో చెరగని ముద్రను వేసుకున్నదన్నారు. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనకరమైన పథకాలను క్షేత్ర స్థాయిలో వారికి అందించడం మరపురాని అంశమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో నిరంతరం ప్రజల వృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ప్రజల మనిషి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు మెట్ట ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని కలివెల జ్యోతి తెలియజేశారు.



# జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి,అక్టోబర్6,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు. ముందుగా గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గాయని వాటిని కొనుగోలు చేసి డబ్బులు ఆదా చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. అంతేకాకుండా చేతి వృత్తి కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. గ్రామంలో పలువురు ఇళ్ల స్థలాలు లేవని ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించగా రాబోవు రోజులలో తప్పకుండా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. అంగవైకల్యం తో బాధపడుతున్న చిన్నారికి ప్రస్తుతం 6000 పింఛన్ అందుతుండగా ఆమె పరిస్థితి చూసి మానవత్వంతో 15000 రూపాయ లు ఫించను అందేలా కలెక్టర్ కు సిఫార్సు చేస్తా నని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సచివాలయం సిబ్బంది తమ విధులలో ఉన్న ఇబ్బందుల గురించి ప్రస్తావించగా ప్రతి ఒక్కరూ ప్రజల కోసం కష్టపడి పని చేయాలని ఏ ఒక్కరిని కించపరిచే ఉద్దేశం ప్రభుత్వానిక ి లేదని అన్నారు. ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి ప్రతిరోజు ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ



పని చేసుకుంటూ వెళుతున్నానని గ్రామాలలో ఉన్న ప్రతి రాజకీయ నాయకులు ప్రజలకు అందుబాటు లో ఉండి సేవ చేయాలన్నారు. రేషన్ అందడం లేదు అనే ఫిర్యాదు తెలుసుకున్న ఎమ్మెల్యే సూరయ్య పేట కొత్త కాలనీ వాసులకు 15 వ తారీకు వరకు తప్పనిసరిగా రేషన్ అందించాలని రేషన్ డీలర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల .వంశీ, ఉప సర్పంచ్ దండమూడి .శేషు, కొర్లపాటి. లక్ష్మణరావు (దత్తుడు), గన్నిన సత్తిబాబు,కూచిపూడి. గణప తి, పెద్దఅబ్బులు, మరిచర్ల. శ్రీనివాస్, పూలపల్లి బాలకృష్ణ,కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 43.50 లక్షలు సమగ్ర శిక్ష అభియాన్ నిధులు

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసిన టీడీపీ నాయకులువెంకటరామిరెడ్డి



**నందవరం అక్టోబర్ 06(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని సోమల గూడూర్ గ్రామ ఎంపీపీ స్కూల్ నందు వెంకట్రామిరెడ్డి చేతులతో 3 అదనపు తరగతి గదుల కు శంకుస్థాపనకు భూమి పూజ చేయడం జరిగింది. గ్రామం ఎస్సీ కాలనీ లో గల ఎంపీపీ స్కూల్ లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేనందున విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామ టిడిపి నాయకుడు వెంకటరామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు సత్వరమే విషయాన్ని ఎమ్మిగనూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి సమగ్ర శిక్ష అభియాన్ నిధుల నుండి 43.50 లక్షలు మంజూరు చేయించడం జరిగింది. ఇందుకు సంబంధించిన భూమి పూజ ఈరోజు వెంకట్రామిరెడ్డి చేతుల మీద జరిగింది. అదనపు తరగతి గదుల సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకటరామిరెడ్డికి ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ. శివ శంకర్, టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, చంద్ర, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పి. హెచ్.సి వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

– విజయవాడలో మూడవ రోజు కొనసాగుతున్న పి. హెచ్.సి వైద్యుల నిరసనలు



**విజయవాడ , ప్రజా జ్యోతి న్యూస్:** తమ న్యాయమైన సమస్యలకు పరిష్కారానికి కోరుతూ చేపట్టిన పోరాటంలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ మూడవ రోజు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పి. హెచ్ .సి వైద్యులు కోవిడ్ కాలంలో ప్రజల ప్రాణాల కోసం పోరాడారన్నారు. ప్రభుత్వం తమ మనోభావాలను అర్థం చేసుకుని, తమకు తగిన న్యాయం చేస్తుందనే ఆశతో ఉన్నామన్నారు. దూర ప్రాంత గ్రామాలలో, పొడవైన రాత్రులలో, ఎలాంటి సెలవులు లేకుండా, సౌకర్యాలు లేకుండా పని చేస్తున్నామన్నారు. తమ ప్రాథమిక హక్కులుగా లభించాల్సిన వాటి కోసం, విజయవాడలో నిరాహార దీక్ష చేపట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రయోజనాల కోసం చేసే ఉద్యమం కాదని , న్యాయం కోసం చేసే ఆర్తనాదాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని , త్వరలోనే సానుకూలమైన నిర్ణయం వస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు



**తిరువూరు:(సెప్టెంబర్ 06,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలే కాకుండా హామీ ఇవ్వని వాహన మిత్ర అనే కొత్త పథకంతో ఆటో కార్మికులకు ప్రతి ఒక్కరికి 15 వేలు రూపాయలు ఆర్థిక చేయూతనివ్వడం ద్వారా ఆటో కార్మికుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం దసరా కానుకగా వెలుగులు తీసుకువచ్చిందని,ఈ సందర్భంగా ఆటో కార్మికులు కూటమి ప్రభుత్వానికి బిజెపి పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగానే భారతీయ జనతా పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులందరికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, కావున రాష్ట్రంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు, ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జిలు పులపాక బాబు, తోకల శంకర్, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్,( బాబు) కిసాన్ మోర్చ నాయకులు తాళ్ల వెంకట శ్రీనివాసరావు, ఓబీసీ నాయకులు పిల్లి యలమందరావు, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు

**తిరువూరు:(సెప్టెంబర్ 06,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలే కాకుండా హామీ ఇవ్వని వాహన మిత్ర అనే కొత్త పథకంతో ఆటో కార్మికులకు ప్రతి ఒక్కరికి 15 వేలు రూపాయలు ఆర్థిక చేయూతనివ్వడం ద్వారా ఆటో కార్మికుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం దసరా కానుకగా వెలుగులు తీసుకువచ్చిందని,ఈ సందర్భంగా ఆటో కార్మికులు కూటమి ప్రభుత్వానికి బిజెపి పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగానే భారతీయ జనతా పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులందరికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, కావున రాష్ట్రంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు, ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జిలు పులపాక బాబు, తోకల శంకర్, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్,( బాబు) కిసాన్ మోర్చ నాయకులు తాళ్ల వెంకట శ్రీనివాసరావు, ఓబీసీ నాయకులు పిల్లి యలమందరావు, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరి భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు.

**అక్టోబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 2025 స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజన్ 2047 లో భాగంగా స్వచ్ఛంద కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు గౌరవ ముఖ్యమంత్రి పది సూత్రాల కార్యక్రమం నిర్దేశించారన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు అయితేనే తమ తమ పరిసరాలు పరిశుభ్రంగా మారతాయని వివరించారు. గ్రామస్థాయి నుండి వివిధ వర్గాల వారికి స్వచ్ఛత అవార్డులు ప్రకటించడం సంతోషదాయకమని వారి స్ఫూర్తితో మిగతావారు సైతం స్వచ్ఛత కార్యక్రమాల్లో పాలుపంచు కోవాలన్నారు. తమ తమ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలనే తలంపు ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆన అరుణమ్మ మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛంద కార్యక్రమంలో జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమవ్వాలని కోరారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్య కార్మికుల కృషితోనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ దృష్ట్యా పరిసరాల పరిశుభ్రతకు




ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యమంత్రి సైతం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మన ఊరిని మన ప్రాంతాన్ని ప్రేమించినప్పుడే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే అభిప్రాయం కలుగుతుందన్నారు. కష్టపడి పని చేసే వారికి ఇటువంటి అవార్డులతో గుర్తించినప్పుడే మరింత ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా ఉద్యమ స్ఫూర్తితో పనిచేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డీఈవో బాలాజీ రావు, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ నాయకులు పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే వేటుతప్పదు అరకు ఎమ్మెల్యే రేగమత్స్యలింగంహెచ్చరిక.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 6. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నిలవేణి పై అవిశ్వాసతీర్మానం ద్వారా అధ్యక్ష పదవి నుండిగద్దెదింపాలనేఉద్దేశంతో పార్టీకి చెందిన కొందరు ఎం.పీ.టీ.సీలు అవిశ్వాసం తీర్మానం కోరుతూ జిల్లా కలెక్టర్. సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా దాఖలు పరుచుకున్నట్లు ఎమ్మెల్యేకు సమాచారం అందడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీకి ఎటువంటి సమాచారం లేకుండా స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని పార్టీకి ద్రోహం చేసే నాయకులను పార్టీ క్షమించే పరిస్థితి లేదని పార్టీ పరమైన చర్యలతో పాటు పార్టీ ధిక్కరణ కింద పార్టీ నుండి తొలగించడం జరుగుతుందని ఎమ్మెల్యేస్పష్టం చేసినట్లు సమాచారం. అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ ఎం.పీ.టీ.సీలు వారి వారి నిర్ణయాలను వెనక్కి తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఒకవేళ ఏదైనా ఎం.పీ.పీ వల్ల సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సింది పోయి పార్టీకివెన్నుపోటు దారులుగా వ్యవహరించడం సభ్యత కాదని ఎమ్మెల్యే ఆవేదన చెందినట్లు సమాచారం. ఇప్పటికే ఎమ్మెల్యే ఎం.పీ.టీ.సీ లతో ఫోన్లో మాట్లాడి వారించినట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానం ఎందుకు ప్రవేశ ి పెడుతున్నారు. ఎటువంటి అక్రమాలుఅవినీతి జరిగాయి ఎం.పీ.పీ.ని ఎందుకు గద్దె దించాలని ఎం.పీ.టీ.సీలు కంకణం కట్టుకున్నారు అనే దానిపై పార్టీ నాయకులే సరైనసమాధానం చెప్పలేకపోతున్నారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలు గూర్చి అంతగిరి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు సూరిని ప్రజా జ్యోతి సోమవారంనాడు కలిసి అధ్యక్ష హోదాలో వివరణ ఇవ్వాలనికోరగా పార్టీ పరంగా ఇంతవరకు ఎటువంటి సమాచారం అందలేదని అధ్యక్షుడు స్పష్టం చేశారు.

# వెల్దుర్తి ప్రాజెక్టు వెల్దుర్తి 9 వ అంగన్వాడి సెంటర్ పోషణ మాసం కార్యక్రమం



ప్రాజెక్టు సిడిపిఓ లుక్ సార్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో

**(ప్రజాజ్యోత్తి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 06** తల్లిదండ్రులకు పిల్లలకుబాల్యం ఆరంభ దశ విద్య పోషక ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది పిల్లల యొక్క ప్రీ స్కూల్ పూర్వం ప్రాథమిక భాష.విద్య.మానసిక. శారీరకంగా,మేధ సుజనాత్మ అభివృద్ధి ఐదు దశల గురించి మాట్లాడడం జరిగింది పోషణతోపాటు విద్య కూడా ప్రాముఖ్యత అని తెలియ జేయడమైనది పోషణలో ముఖ్యంగా ఉభయ సితీ తగ్గించడానికి కొన్ని పిండి పదార్థాలలో ఉపయోగించి వాటిని



ఎలా తయారు చేసుకోవాలి అని చిరుధాన్యం జొన్నలు తీసుకోవడం వల్ల ఎక్కువ ఐరన్ కాలుష్యం విటమిన్లు ప్రయోజనాలు ఉన్నాయి జొన్న పిండితో జొన్న మురుకులు జొన్న బర్ఫీలు జొన్న లడ్డు జొన్న పిండి ఆకుకూరల మిక్స్ చేసి వివిధ తిను పదార్థాలు తయారు చేసే విధానాన్ని



తల్లిదండ్రులకు తెలియజేయడమైనది పోషణమా విలువల గురించి తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె మమత అంగన్వాడి కార్యకర్తలు విజేత రేణుక ఎక్సిబా సరస్వతి ఈ దమ్మ వరలక్ష్మి హెల్పర్స్ గ్రామ ప్రజలు తల్లిదండ్రులు పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా టిడిపి మండల కమిటీ, అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం

**హాజరుకానున్న రాష్ట్రమంత్రి నిమ్మల, ఆచంట ఎమ్మెల్యే పితాని, జిల్లా అధ్యక్షుడు రామరాజు తదితరులు**

**భారీ ఏర్పాట్లు.. అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం మహోత్సవం**

**పోడూరు మండలంలో టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నూతన ఉత్తేజం**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు, అక్టోబర్ – 06** : ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న శుభదినం రానే వచ్చింది. తెలుగుదేశం పార్టీ (టిడిపి) మండల కమిటీ అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం ఆలస్యమైన అంగరంగ వైభవంగా ఆ పార్టీ అతిరథ మహారథులు, శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ జరగనుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవం పోడూరు టిటిడిలో మంగళవారం సాయంత్రం 3 గంటల నుండి జరగనుందని టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో పోడూరు మండలం ప్రత్యేక సంతరించుకుంది. మండలంలో 16 గ్రామాలు ఉంటే ఎనిమిది గ్రామాలు ఆచంట నియోజకవర్గానికి మరో ఎనిమిది గ్రామాలు పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోకి రావడం విశేషం. దీంతో ఉమ్మడి పార్టీ కార్యక్రమాలకు స్తబ్దత నెలకొంది. కమిటీల ఏర్పాటు పూర్తై ప్రమాణ స్వీకార మహోత్సవం జరగనున్న నేపథ్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది అనడంలో సందేహమే లేదు. ఇస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి భారీఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండల కమిటీ వివరాలు ఇలా.. టిడిపి మండల అధ్యక్షుడిగా రుద్రరాజు రమేష్ రాజు (పోడూరు), ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాసరావు (వద్దిపర్రు), ఉపాధ్యక్షుడిగా మీసాల సత్యనారాయణ (వేడంగి), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుడాల శ్రీనివాసు (జిన్నూరు), కొండేటి నాగ వెంకట దుర్గాప్రసాద్ (వేడంగి)., గుబ్బల వెంకటేశ్వరరావు (కవిటం) అలాగే కార్యదర్శులుగా పీతల సాల్మన్ రాజు (పెనుమదం), తుమ్మూరి శివ ప్రసాద్ (పి. పోలవరం ), కుక్కల వెంకటేశ్వరరావు (పండితవిల్లూరు), కోశాధికారిగా కడలి సత్యనారాయణ (గుమ్మలూరు), పదిమంది కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నది. అనుబంధ సంఘాల వివరాలు కమిటీ వివరాలు ఇలా.. మండల తెలుగు రైతు కమిటీ అధ్యక్షుడిగా బొక్కా సూర్యనారాయణ (పోడూరు), మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా కుక్కల దుర్గారావు (గుమ్ములూరు), మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చొప్పల శ్రీనివాస్ (జిన్నూరు), మండల తెలుగు యువత అధ్యక్షుడిగా జడ్డు సూర్యారావు (జిన్నూరు ),



మండల తెలుగు మహిళా అధ్యక్షురాడిగా దొమ్మేటి పార్వతి (జిన్నూరు ) ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో కార్యకర్తలు హాజరు కానున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

౧ ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ ప్రజల వినతులను స్వీకరించి, 64 అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి తక్షణ పరిష్కారం సూచించారు.భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల వంటి అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా బాధిత 69 మంది కుటుంబాలకు 39,22,163/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధితులకు అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# వెల్దుర్తి బీ.సి బాలికల వసతి గృహ అధికారిణి గిరిజా దేవి కి జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా అవార్డు



**(ప్రజాజ్యోత్తి న్యూస్) అక్టోబర్ 06** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బీసీ బాలికల వసతి గృహం అధికారిణి గిరిజాదేవి కి 2025 వ సంవత్సరానికి గాను జిల్లా స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా అవార్డును నేడు కర్నూల్ కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పారిశ్రామిక మంత్రి టీజీ భరత్,జాయింట్ కలెక్టర్ బి.నవ్య చేతులమీదుగా అందజేశారు.వెల్దుర్తి బీసీ బాలికలవసతి గృహంలో రైతులు రైతు కూలీల పిల్లలు ఎక్కువగా చదువుతున్నారు,ఈ వసతి గృహాన్ని ఎంతో పరిశుభ్రంగా ఉంచి వెల్దుర్తి గ్రామం లో డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, లాంటి జ్వరాలు ప్రభలినప్పటికీ వసతి గృహంలో పూర్తిస్థాయిలో విద్యార్థినిలను ఆరోగ్యం,సంరక్షణ పరిశుభ్రత చర్యలతో ఎటువంటి సమస్య లేకుండా గిరిజాదేవి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగంపై పూర్తిస్థాయిలో అంక్షలు విధించి విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా హాస్టల్లో ఎంతో పరిశుభ్రతను మెయింటైన్ చేస్తున్నారు.ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో ఆమెకు జిల్లా స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్రా అవార్డును ఇవ్వడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థినిల తల్లిదండ్రులు గిరిజాదేవిని అభినందించారు.

# గోవర్ధన గిరి లో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

**హాజరు కానున్న వాల్మీకి ఎమ్మెల్యేలు ప్రముఖ వాల్మీకి నేతలు**



**(ప్రజాజ్యోత్తి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 06** గోవర్ధనగిరి గ్రామంలో అక్టోబర్ 08 వ తేదిన ఆదికవి, రామాయణ కర్త వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని వెల్దుర్తి మండల మరియు గోవర్ధన గిరి వాల్మీకి సంఘం నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,కాల్వ శ్రీనివాసులు ఎమ్మెల్సీ లు బీ.టి.నాయుడు, మధుసూదనరావు,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ బాబు,వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ,కర్నూలు మేయర్ బీవై రామయ్య,ఏ.పి. ఫుడ్ కార్పొరేషన్ మాజీ మెంబర్ గుడిసె కృష్ణమ్మ ,యం.మహేష్ కుమార్ ఎస్పీ యన్. సి, కమాండ్మెంట్ హెచ్ .జీ.యస్ కర్నూలు, పత్తి కొండ డీయస్పి వెంకట రమణయ్య, వాల్మీకి జాతియ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు,తెలుగు దేశం నాయకులు వలసల రామకృష్ణ ఆలూరు మాజీ జడ్పీటీసి రాంభీమ్ నాయుడు,తదితరులు పాల్గొననున్నారని కనుక వెల్దుర్తి మండలం మరియూ డోన్ క్రిష్ణ గిరి మండలాలకు చెందిన వాల్మీకులందరు తప్పకుండా విచ్చేసి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వెల్దుర్తి మండల వాల్మీకి సంఘం నాయకులు మరియు గోవర్ధనగిరి వాల్మీకి నాయకులు కోరారు

# కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించి సాంప్రదాయం మంగళ వృత్తిని బ్రతికించాలని

: మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి

**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులు తొలగించి సంప్రదాయం మంగళ వృత్తిని బ్రతికించాలని, భవిష్యత్తులో కార్పొరేట్ మంగళ షాపులను ఇతర మతాలవారు ఇతర కులాలు వారు మన మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించరాదని కౌన్సిల్లో తీర్మానం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ భవాని కి క్షురవృత్తి దారుల సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులు నిర్వహించేవారు ఇతర రాష్ట్రాల నుంచి క్షవర చేసే వారిని పిలిపించుకొని పట్టణం లో ఆరు షాపులు నిర్వహిస్తున్నారు.ఈ షాపుల్లో మొత్తం 30 నుండి 40 మంది పని చేస్తున్నారు.దీనివలన పూర్వం నుండి క్షురవృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మేము బ్రతక డం కష్టంగా మారింది పట్టణంలో సాంప్రదాయ క్షవరవృత్తి దారులకు షాపులు 500 పైన ఉన్నాయి.ఈ షాపులు పైన ఆధారపడి జీవిస్తున్న కుటుం బాల 1500 ఉన్నాయి. మరియు గుంతకల్లు మండలం లోని చుట్టూ ఉన్న గ్రామాల్లో 200 షాపులు ఉన్నాయి వీటి మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు 600 ఉన్నాయి. పట్టణము మరియు పల్లెల్లోని ప్రజలు కార్పొరేట్ మంగళ షాపులకు అలవాటు పడేవి ధంగా ఆకర్షిస్తున్నారు దీని వలన సాంప్రదాయ చోర వృత్తి ని నమ్ముకొని మంగళ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది.దీని వలన షాపులలో పనులు లేకబ్రతకడం కష్టమైంది.డిగ్రీలు,పీజీలు చదివి ఉద్యోగాలు రాక పట్టణంలో పరిశ్రమలు లేక ఇతర పన్నులకు ఇతర ప్రాంతాలకు పోలేక కుల వృత్తిలో పుట్టినందుకు వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మాకు కార్పోట్ మహమ్మారి షాపులు. మా కడుపున కొడుతున్నాయి కావున తమరు కార్పొరేట్ మంగళ షాపులు పెట్టిన వారిని తొలగించి భవిష్యత్తులో పట్టణంలో పెట్టకుండా అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మాకు అనుకూ లంగా తీర్మానించి మమ్ములను మా కుటుంబాలను కాపాడాల ని మా వృత్తిని ఇతర కులాల వారు ఇతర మతాలవారు దోచుకోకుండా రక్షించాలని మున్సిపల్ చైర్పర్సన్ ని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం



జరిగింది.ఈ కార్యక్రమంలో క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి సూరి,కోశాధికారి బ్రహ్మ మరియు నాయకులు శంకర్,శివ,అజయ,నీలా కుమార్,నరేష్,అజయ్,అంజి, సాయి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# జీఎస్టీ తగ్గింపు పై శ్రీ విజేత లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**తాళ్లపూడి,అక్టోబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జి ఎస్ టి 2.0 ధరలతో పేద , మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ప్రతి నెలా ఒక కుటుంబాని కి సుమారు 1500 రూపాయల వరకు ఆదా అవుతుందని శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యా శాఖ ఉన్నత అధికారుల ఉత్తర్వులు మేరకు సోమవారం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వక్తృత్వం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ ఉపాధ్యాయులు అలీ, విజయ్, గంగారత్నం, మేరీ కిరణ్మయి, చంద్రమాలిక, చంద్రిక పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రజా ఉద్యమంగా మారింది







**కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్**
**స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది**

**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణం నుంచి గ్రామాల వరకు పరిశుభ్రత కోసం కృషి చేసిన క్లాప్ మిత్రుల వల్లే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో జరిగిన స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.వేడుకల ప్రారంభంలో కలెక్టర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిని వెలిగించారు. అనంతరం జిల్లాలో వివిధ విభాగాలుగా ఎంపికైన 49 అవార్డులను ఆయన ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. రాబోయే మూడు నెలల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించనున్నామని చెప్పారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంగా మార్చడమే లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. వ్యర్థాలను వనరులుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 146 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గాంధీజీ చెప్పిన 'పరిశుభ్రతే నిజమైన స్వాతంత్ర్యం' అనే ఆలోచనకు అనుగుణంగా బాపట్ల జిల్లా రాష్ట్రంలో తృతీయ స్థానం పొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల కృషి వల్లే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా పనిచేస్తున్నాయని వివరించారు.బుడా చైర్మన్ చలగాల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాపట్లను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడంలో యంత్రాంగం కంకణబద్ధంగా ఉందన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణ భట్టు మాట్లాడుతూ సమాజం కోసం అందరూ కలసి పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజా భాగస్వామ్యంతో ముందుకు



సాగుతోందన్నారు. చెత్త వేరు చేసే పద్ధతిలో ప్రజల చైతన్యం పెరుగుతోందని తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం. వెంకటరమణ, చిన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణం కాపాడితేనే ప్రజల ఆరోగ్యం కాపాడవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి. గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు, జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

# వాహన రూల్స్ ఉల్లంఘనపై ప్రత్యేక డ్రైవ్ జరిమానాలు విధించిన పోలీసులు



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం బాపట్ల పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల భాగంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. బాపట్ల టౌన్ ఎస్‌హెచ్‌ఓ రాంబాబు ఆధ్వర్యంలో టౌన్ ప్రాంతంలోని ప్రధాన వీధులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్ పరిసరాల్లో ఈ డ్రైవ్ నిర్వహించారు. రాంగ్ పార్కింగ్ చేసిన మూడు చక్రాలు, నాలుగు చక్రాలపై చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ క్రమశిక్షణను నెలకొల్పడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ప్రజలను రూల్స్‌ను గౌరవిస్తూ వాహనాలను సరిగా పార్క్ చేయాలని, రోడ్డు భద్రతకు సహకరించాలని సీఐ రాంబాబు విజ్ఞప్తి చేశారు.

# రోటరీ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణం గాంధీ రోడ్డు లోని స్టేట్ బ్యాంక్ ప్రక్కన రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించబడే రోటరీ కంటి ఆసుపత్రి నందు లేటెస్ట్ మిషనరీ అధునాతనమైన ఆపరేషన్ థియేటర్ 20 మంది సిబ్బంది అనుభవజ్ఞులైన ఇద్దరు ఫ్యాకో సర్జన్స్ సేవల ద్వారా మధుమేహ( షుగర్) వ్యాధి గ్రస్తులకు మరియు 60 సంవత్సరముల వయస్సు పైబడిన వారందరికీ ప్రతి శుక్రవారం మరియు శనివారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ నేత్రాలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని రోటరీ కంటి ఆసుపత్రి ప్రెసిడెంట్ కోటా శివకుమార్ సెక్రటరీ ఎం వి ఎన్ ప్రభులు తెలియజేశారు సేవాభావంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 08564 247012 మొబైల్ నెంబర్ 6303 448294

# రెవిన్యూ -వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ: 50,000/- లు నష్టపరిహారం చెల్లించాలి



సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ..

**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 06** కర్నూలు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,రెవెన్యూ - వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరానికి రూ: 50,000/- లు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ) ఏ.పి. రైతు సంఘం ల ఆధ్వర్యంలో మండల కార్యదర్శి టి కృష్ణ.సిపిఐ మండల నాయకులు బోయనపల్లె వెంకటేశ్వర్లు సూదేపల్లె.సిపిఐ నాయకులు చంటి.నరసాపురం సిపిఐ ఆంజనేయులు.కలిసి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కు కర్నూలు జిల్లా రైతాంగం అతలాకుతలం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో విస్తారంగా రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని,అయితే దురదృష్టవశాత్తు అధిక వర్షాలు కారణంగా పంటలు చేతికి రాకుండా పూర్తిగా దెబ్బతిన్నాయని,దాంతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కారణంగా పంట పొలాల్లో నీళ్లు నిలిచిపోవడంతో పంటలు పూర్తిగా కుళ్లి పోయావని, ఏ రైతును కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పత్తి, టమోటా, ఉల్లి, కంది, ఆముదం, మిర్చి, కొర్ర, సజ్జ, వేరుశనగ తదితర పంటలు విస్తృతంగా సాగు చేసారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంకలు-వాగులు దగ్గర చుట్టుపక్కల దెబ్బ తిన్న పంట పొలాలను మాత్రమే అంచనా వేయమని రెవెన్యూ- వ్యవసాయ శాఖల అధికారులు ను అదేశించిందని ,ఇది కరెక్టు కాదని ఆయన అన్నారు.మొత్తం పంట పొలాలు నీట మునిగిపోతే వంక, వాగుల చుట్టు పక్కల పొలాలను పరిశీలించడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. నష్టం జరిగిన ప్రతి పంట పొలంను రెవిన్యూ, వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చూడాలని అప్పుడే అధికారులుకు ఎంత నష్టం జరిగిందే విషయం తెలుస్తుందని ఆయన అన్నారు. అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్లపై పరపోసే పరిస్థితి దాపురించిందని తెలిపారు.ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని అందుకోసం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. వంకలు, వాగులు చుట్టుపక్కల దెబ్బతిన్న పంటల నష్టాన్ని మాత్రమే కాకుండా నష్టపోయిన మొత్తం పంటలను అంచనా వేయాలని ఆ విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు వలన రైతులందరికీ న్యాయం జరగదని,కేవలం వాగులు, వంకలు చుట్టు పక్కల ఉన్న పొలాల రైతులకు మాత్రమే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి పొలాన్ని పరిశీలించి నష్టపోయిన ప్రతిరైతుకు నష్టపరిహారం చెల్లించాలని అప్పుడే రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించెంత వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ఈనెల 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 13వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం లో జరుగు మాదిగల చైతన్య మహాసభ అనంత పురం జిల్లా నియోజకవర్గ పర్యటనలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మన జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మన నియోజకవర్గంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి గౌరవ అధ్యక్షులు నరసింహు లు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి డి.మంజునాథ్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి జయరాం మాదిగ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు బాలాంజనేయులు మాదిగ,మండల మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కామినేని పల్లె టిడిపి నేతలు



**శిరివెళ్ల అక్టోబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు శిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు కామినేని పల్లి గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని సిరిగిరి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రీసన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, బ్రదర్ లక్క అనిల్ కుమార్.

# ప్రజా వేదిక విన్నపం ఒకసారి ఆలోచించండి

జాగ్రత్త ు ప్రజల ప్రాణాలు విలువైనవి

**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఏపీలో కాల్తీ/నకిలీ మద్యం కేసులు పెరుగుతున్నాయి. దయచేసి ఎవరూ మద్యం సేవించవద్దు.ప్రాణాలు మహత్తరమైనవి మద్యం కోసం వాటిని కోల్పోవద్దు. అని మీడియా ద్వారా జెరిపిటి వీరాంజనేయులు కోరారు.దీని కారణం ఎవరు....? ఎవరు బాధ్యత వహిస్తారు...? అని ప్రశ్నించారు.నకిలీ మద్యం తయారు చేయేవారు ప్రధానంగా బాధ్యులు అన్నారు.రమ్ములో ప్రమాదకర రసాయనాలు కలిపి తయారు చేయడం,ప్రజల ప్రాణాలతో చెలగాటం శోచనీయం అన్నారు.అనధికార విక్రేతలు,డీలర్లు ,చౌకగా అమ్మేందుకు బాటిల్స్, షాపులు పెట్టే వారు కూడా పాత్రధారులు అన్నారు. ప్రభుత్వ నియమాలు ఉల్లంఘించే ఫ్యాక్టరీలు,సరఫరాదారులపై చర్యలు తీసుకోవాలని కొన్నిసార్లు ప్రభుత్వంతో అంటకాగినా వ్యక్తులే కల్తీ సరుకులు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు .రెగ్యులేటరీ పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయన్నారు.ఎక్సైజ్, ఫుడ్ సేఫ్టీ, స్థానిక అధికారులు పరిశీలన తక్కువ అయితే సమస్య పెరుగుతుందని తెలిపారు.సమాజం/వినియోగదారుల అప్రమత్తత లోపంవల్ల కల్తీ మితిమీరి పోతుందన్నారు .మూతలు, బ్రాండ్లు నిర్ధారించకుండానే తీసుకోవడం ప్రమాదాన్ని పెంచుతుంద న్నారు.అలాంటి ప్రమాదమైతే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. తయారీదారు, ప్రచారం, పంపిణీచేసిన వాడు, విక్రేత, పర్యవేక్షణ అధికారి బాధ్యులన్నారు. పర్యవేక్షణలో విఫలం అయితే సంబంధిత అధికారులు, స్థానిక వ్యైద్యం, ప్రభుత్వ యంత్రాంగం కూడా ప్రశ్నార్థకం అవుతారు.ఈ సమయంలో మీరు ఏమీ చేయాలి...? (తక్షణ చర్యలు) ఎవరైనా అస్వస్థత చూపితే వెంటనే వైద్యసేవలు (ఎమర్జెన్సీ:లి 102/108 ఫోన్ కాల్ ద్వారా సంప్రదించండి) స్థానిక ఆరోగ్య కేంద్రాల వద్దకు తీసుకెళ్ళండి.నిర్భయంగా పోలీస్‌కు ఫిర్యాదు (100 లేదా స్థానిక స్టేషన్) చేసి నమోదు చేయించండి. అక్రమార్కులకు శిక్ష పడేవిధంగా సహకరించండి.ఎక్సైజ్ లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వండి. బాటిల్ /ప్యాకేజింగ్/ బిల్లు/విక్రేత వివరాలు సేకరించండి ు సాక్ష్యంగా పెట్టుకోండి. సోషల్ మీడియాలో బాధితులే పబ్లిక్ ప్రొడక్షన్ పోలీసులు లాగా షేర్ చేసి ఇతరులను అప్రమత్తం చేయండి. (అనవసర భయనికి లోనికాకుండా నిజమైన సమాచారం షేర్ చేయండి.) ఎవరకైనా మద్యం సేవించిన వారిలో అనారోగ్య లక్షణాలు చూపితే వెంటనే 102/108/పోలీస్‌కు సమాచారం ఇవ్వండి అని ప్రజాసంకల్ప వేదిక జెరిపిటి వీరాంజనేయులు, రాష్ట్ర మీడియా జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ నకిలీ మద్యం బాధితులకు కోరారు.ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యం, చుట్టుముట్టే నకిలీ పరిసరాలు, పర్యవేక్షణ లోపాలు, మరియు నకిలీ సరఫరాదారుల క్రూరత్వం అక్రమ సంపాదన ప్రధాన కారణాలన్నారు.కానీ మీరు, సమాజం, పట్టణ/గ్రామ అభ్యర్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజా సంకల్ప వేదిక మీడియా ద్వారా జెరిపిటి వీరాంజనేయులు కోరారు



# కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం ఏరులై పారుతుంది.

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**రాయచోటి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కూటమి నేతల నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడిన నేపథ్యంలో మరణాలపై విచారణ జరపాలి.. అక్రమంగా నడుపుతున్న బెల్టు షాపుల్లోనే ఈ నకిలీ మద్యం ఏరులై పారుతున్నదనేది బహిరంగ రహస్యమే ప్రజల ప్రాణాలకి విలువ లేకుండా కాసులకి కక్కుర్తి పడిన కూటమి నేతలు నకిలీ మద్యం మాటున వారి బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రజలకి విషాన్ని పోస్తున్నారు ఇప్పటికే రాయలసీమ అన్నమయ్య జిల్లా మొలకలచెరువులొ టిడిపి నకిలీ మద్యం ఫాక్టరీ, కోస్తా జంగారెడ్డిగూడెం లో జనసేన నకిలీ మద్యం తయారీ, దీని లింకులు మళ్ళీ రాజధాని దగ్గరగా ఇబ్రహీంపట్నంలో రాష్ట్రం మొత్తము నకిలీ మద్యం తో నింపి ప్రజలని చంపేస్తున్నారు ఈ టిడిపి లిక్కర్ గాంగ్.ఈ నేపథ్యంలో కూటమి పాలనలో మద్యం తాగుతూ చనిపోయిన ఈ మరణాలపై ఖచ్చితమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది. నకిలీ మధ్యమే వీరి ప్రాణాలు తీసిందా అనే అనుమానం ప్రజల్లో బలంగా ఉంది. పెద్దనందిపాడు మండలంలోని అబ్బినేనిగుంటపాలెం గ్రామానికి చెందిన కొచ్చర్ల విజయరాజు (37) మద్యం తాగి తాగినచోటే చనిపోయాడు.తన తండ్రి మరణించాడనే భాదలో కుమారుడు గౌతుకట్ల నాగేశ్వరరావు(48), అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన బందువు తెల్లమేకల నాగేశ్వరరావు(40) కలిసి మద్యం తాగారు. కొద్దిసేపటకి ఇద్దరూ కడుపు నొప్పి, వాంతులతో సొమ్ముసిల్లి పడిపోయారు. వెంటనే వీరిని సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. మృతి చెందినట్టు చెప్పారు. రణస్థలం మండలం దేరసాం గ్రామానికి చెందిన త్రినాధ రావు ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా కనిపించలేదు. పోలీసులకి ఫిర్యాదు చేశారు. త్రినాధరావు సమీపంలో గల ఒక తోటలో మద్యం సేవించి అక్కడే మృతి చెందాడని పోలీసులు ప్రకటించారు.నెల్లూరు జిల్లా వెంకటా చలం మండలం బురాన్ పూర్ గ్రామంలో ఒడిశాకు చెందిన ఇంద్రా (48) అనే వ్యక్తి మద్యం తాగి ఆ మత్తులో స్పృహ కోల్పోయి మృతి చెందారు. విజయవాడ ు కాచవరం-దాములూరు రోడ్డులోని కొత్తచిలుకూరు వద్ద ఓ వైన్స్ దుకాణంలో దాములూరు గ్రామానికి చెందిన షేక్ చిన్నమస్తాన్ (60) మద్యం తాగేందుకు దుకాణం వద్దకు వచ్చాడు. షాపులో మద్యం బాటిల్ కొనుగోలు చేసి సిట్టింగ్ రూమ్లో కూర్చుని మద్యం తాగుతూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. బాపట్లకు చెందిన చేపల రఘు రామ్(39) ఓ ప్రైవేటు కంపెనీలో ఆర్ఎఫ్ఎస్ఐడీ ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. కంపెనీ పనుల నిమిత్తం నెల్లూరుకు వెళ్ళాడు. నగరం లోని ధనలక్ష్మీపురంలో ఉన్న ఓ హెూటల్లో గది అద్దెకు తీసుకుని కంపెని పనులు ముగుసిన తరువాత మద్యం సేవిస్తూనే కుర్చీలోనే కూర్చొని రఘు రామ్ మృతి చెందాడు.శ్రీకాకుళం జిల్లా పలాస గ్రామానికి చెందిన పెద్దబ్బాయి బ్రతుకు దెరువు కోసం నెల్లూరుకు తరలివచ్చి రామచంద్రాపురంలో గదిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నాడు. కూలీ పనులు చేసుకుని వచ్చి మద్యంసేవించి నిద్ర లోనే మృతి చెందాడు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామానికి చెందిన కాకాని వంశీ (24) బెల్ట్ షాపు వద్ద మద్యం తాగి వచ్చి పడుకున్నాడు ఈ క్రమంలో వంశీకి అకస్మాత్తుగా కడుపులో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన జంగారెడ్డి గూడెంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. పెరవలి మండలం నడుపల్లి పంచాయతీ పరిధి నడిపల్లి కోటకు చెందిన చదలవాడ ప్రసాద్(37) మద్యం తాగడంతో స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.తిరుపతి రూరల్ మండలం తిరుచా నూరులోని రంగనాథ రోడ్డులో చెందిన దిలీప్(25), వినాయక అలియాస్ వినయ్ (20) వరుసకు అన్నదమ్ములు. కారులో మద్యం సేవించి.. ఏసీ ఆన్ చేసుకొని నిద్రపోయారు. మత్తులో ఉన్న వారిద్దరూ ఊపిరాడక మరణించారు. అయితే కారు అద్దాలు మూసి ఉండటంతో చనిపోయారని చెప్పినా వాళ్ళు తాగిన మద్యం నకిలీదా లేదా అనేది కూడా తేల్చాలి.వేపాడకు చెందిన పూడి శంకర్(50) అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న ఓ మామిడితోటలో మద్యం తాగి తాగినచోటే మృతిచెందాడు. చిత్తూరు జిల్లాలో చిత్తూరు వైన్స్ అనే ఓ వైన్స్ షాపు వద్ద మద్యం సేవించిన వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలి ఆ వైన్ షాప్ ముందే చనిపోయాడు. మృతుడు సత్య నారాయణ పురానికి చెందిన రుకుగా అక్కడి స్థానికులు గుర్తించారు.గుంతకల్లు పట్టణంలోని కీర్తి వైన్ షాపు ఆవరణలో పెద్దన్న అనే వ్యక్తి మద్యం తాగి ఉన్న ఫలంగా ఒక్కసారి కుప్పకూలి అక్కడే పడిపోయి చనిపోయాడు. ఈ మరణాలపై విచారణ జరిపి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని వైఎస్ఆర్సిపి స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి.

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్


అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్





**రాయచోటి, అక్టోబర్ 06 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరిం చాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు రాయచోటి మండలం కొత్తపేటకు చెందిన దివ్య తనకు భూమి లేనప్పటికీ తన ఆధార్ నెంబర్ తో కొన్ని ఎల్ పి ఎం నెంబర్లు లింక్ అయి ఉన్నాయని దీనివల్ల తనకు తల్లికి వందనము లాంటి పథకాలు అందడం లేదని తన ఆధార్ నెంబర్కు తనకు లేని భూములకు లింకును తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించు కున్నారు. రాయచోటి మండలానికి చెందిన షేక్ షర్ఫుని తన భర్త చనిపోయిన తర్వాత తనకు వితంతు పింఛన్ అందడం లేదని తనకు వితంతు పింఛన్ అందేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.పీలేరు మండలానికి చెందిన సురేంద్ర తన ఆధార్ నంబరు తప్పుగా ఉన్నందున తనకు తల్లికి వందనం పథకం అందడం లేదని ఆన్లైన్లో ఆధార్ నెంబర్ సరి చేయడం కోసం సచివాలయంలో అర్జీ పెట్టుకున్నానని అయితే సమస్య పరిష్కారం కాలేదని తన సమస్య పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించు కున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిజెఐ పై చేసిన దాడికి నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో రేపు నిరసన కార్యక్రమం




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గారి పై దాడిని ఖండిస్తూ రేపు అనగా మంగళవారం సాయంత్రం 5-30 నర్రకు ప్రొద్దుటూరు పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం కలదు అందరూ హాజరై నిరసన కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర మాల మహానాడు కోరడమైనది జై భీమ్ రామోజీ ఇమ్మానుయేల్ నేషనల్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాల మహానాడు.

## మార్కెట్ వేలం పాట టైం మార్చాలి

రైతు సంఘం కలెక్టర్ కు వినతి



**రాయచోటి అక్టోబర్ 6 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వేలం పాట టైమ్ మార్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడు లు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు రాయచోటి కూరగాయల మార్కెట్ కు 9 మండలాల రైతులు తాము పండించిన పలురకాల కూరగాయలు ఆకుకూరలు మార్కెట్ కు తరలిస్తుంటారు అయితే మార్కెట్లో గతంలో కరోనా సమయంలో అర్ధరాత్రి సమయంలో కూరగాయల వేలంపాట నిర్వహించే వారు అప్పటినుంచి అలాగే కూరగాయల మార్కెట్ వేలం పాట సాగుతుంది దీంతో రైతులు అష్ట కష్టాలు పడి అర్ధరాత్రికి మార్కెట్ కు పండించిన కూరగాయలు ఆకుకూరలు తదితర వాటిని తీసుకురావడం చాలా ఇబ్బంది పడుతున్నారు పగలంతా తమ పొలాల వద్ద పండించిన పంటలను కోతలు కోసుకొని వాటిని బస్తాలలో బుట్టలలో నింపుకొని మార్కెట్కు తీసుకు రావడం చాలా ఇబ్బందిగా ఉంది కావున కరోనా వ్యాధి కంటే ముందు మార్కెట్ వేలం ఎలానిర్వహించేవారు అలాగే కొనసాగించాలని కలెక్టర్ ను కోరారు కలెక్టర్ పరిశీలించి రైతులకు అనుకూలమైన సమయంలో వేలంపాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చినట్లు చెప్పారు

## బాపట్ల మండలంలో నూతన చెక్‌పోస్టులు

ు రైతులకు పారదర్శక లావాదేవీలకు మార్గం సుగమం

మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభం




**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండల పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను సోమవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంటల రవాణాలో పారదర్శకత, నియంత్రణ, మార్కెట్ దోపిడీల నివారణలో చెక్‌పోస్టులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.రైతులు సముచితమైన ధరలు పొందేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ సంస్కరణల్లో భాగంగానే ఈ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయని చెప్పారు. పంటల బరువులు, రవాణా వివరాలు, వాహనాల గమ్యస్థానాలు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నమోదు అవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ, సిబ్బంది, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, బాపట్ల మండలంలోని అన్ని పంట కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూపతి రావు డైరెక్టర్లు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లబ్ధి

వ్యవసాయ,ఉద్యాన శాఖల ఆధ్వర్యం లో సూపర్ జీఎస్టీ 2.- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం




**రాయచోటి ,అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాల కొనుగోలులో జీఎస్టీ తగ్గింపు తోరైతులకు ఎంతో లబ్ధి జరుగుతుందని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారుసోమవారం 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమంపై రాయచోటి టౌన్ మాసా పేట నందలి మార్కెట్ యార్డు నందు వ్యవసాయ,ఉద్యాన శాఖలు సంయుక్తంగా రైతులకు,ప్రజలకు అవగాహన కొరకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలసి రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం వల్ల రైతులకు అవసరమయ్యే ట్రాక్టర్లు, డ్రిప్పు స్ప్రింకర్లు మీద ఐదు శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com